PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 142 | విజయవాడ,శుక్రవారం 23 డిసెంబర్ 2022 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 23 December 2022 | Rs



పని భద్రత కోసం పోరు

- సిఆర్‌డిఎను ముట్టడించిన పారిశుధ్య కార్మికులు

• లోపలి పేజీలో..•

ప్రతి శుక్రవారం హాజరు నివేదికలు

- జిఎడి మరో తాజా ఆదేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అధికారులు, ఉద్యోగుల ఫేషియల్ హాజరుపై ప్రభుత్వం వెనక్కు తగ్గడం లేదు. రెండు నెలలుగా తాము ఇస్తున్న ఆదేశాలను తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేస్తోంది.

అయినా ఇప్పటికీ అనేక మంది ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో తాజాగా మరోసారి సర్క్యులర్ జారీ చేసింది. తాజా ఉత్తర్వుల్లో ఉద్యోగులు, అధికారుల హాజరుపై ప్రతి శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేసింది.ముందుగా ఈ నివేదికలను శాఖాధిపతులకు నివేదించాలని, తరువాత సాధారణ పరిపాలన శాఖకు సమర్పించాలని పేర్కొంది.



మధురాంతకం నరేంద్ర



వారాల ఆనంద్

మధురాంతకం నరేంద్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

వారాల ఆనంద్‌కు అనువాద పురస్కారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రముఖ తెలుగు రచయిత మధురాంతకం నరేంద్రను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రచించిన మనోధర్మపరాగం నవలకు ఈ పురస్కారం లభించింది. అలాగే రచయిత, కవి వారాల ఆనంద్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం లభించింది. ప్రముఖ రచయిత గుల్జార్ హిందీలో రాసిన గ్రీన్ పోయెమ్స్ (కవిత)ను 'ఆకుపచ్చ కవితలు' పేరుతో చేసిన అనువాదానికి ఈ అవార్డు లభించింది. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులు చంద్రశేఖర్ కంబర్ అధ్యక్షతన జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం అనంతరం గురువారం ఈ అవార్డులను ప్రకటించారు. 2022 ఏడాదికి గాను మొత్తం 23 భాషలకు అవార్డులను, 17 పుస్తకాలకు అనువాద పురస్కారాలు వీటిలో ఉన్నాయి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులకు సంబంధించి ఏడు కవిత్వం, ఆరు నవల, రెండు లఘు కథలు, మూడు ప్లే డ్రామా, రెండు సాహిత్య విమర్శ, ఒక ఆత్మకథ రచన, ఒక ఆర్టికల్స్ సేకరణ, ఒక సాహిత్య చరిత్రకు సంబంధించిన పుస్తకాలు సాహిత్య అకాడమీ అవార్డులు గెలుచుకున్నాయి. తెలుగు భాషకు జ్యూరీ సభ్యులుగా సిఎల్‌ఎల్ జయప్రద, నందిని సిద్ధారెడ్డి, పి. కుసుమ కుమారి వ్యవహరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించిన మనోధర్మపరాగంలో శతాబ్దన్నర కాలంనాటి దేవదాసీ వ్యవస్థ స్వరూపం, ఈనాం భూముల రద్దుతో వారి జీవితాల్లో వచ్చిన మార్పులు తదితర అంశాలను మధురాంతకం నరేంద్ర కళ్లకు కట్టారు. నరేంద్ర చిత్తూరు జిల్లా పాకాల మండలం, రమణయ్యగారి పల్లెలో 1959 జూలై 16న నరేంద్ర జన్మించారు. ఆయన తండ్రి ప్రముఖ రచయిత మధురాంతకం రాజారం. ఆంగ్ల సాహిత్యంలో ఎంఎ చేసిన నరేంద్ర, రవీంద్రనాథ్ ఠాగూర్ కథలపై ఎంఫిల్, నయనతార సెహగల్ రచనలపై పిహెచ్‌డి చేశారు. సాహితీ రంగంలో చేసిన కృషికి గాను 2014లో మల్లెమాల సాహితీ పురస్కారంతో మరో 11 రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు దక్కాయి. అనువాద పురస్కారం పొందిన వారాల ఆనంద్ వారాల ఆనంద్ తెలంగాణలోని వేములవాడలో 1958 ఆగస్టు 21న జన్మించారు.

డిగ్రీ వరకు విద్యాభ్యాసం కరీంనగర్‌లో జరిగింది . ఉస్మానియా విశ్వవిద్యాల యంలో పి.జి. తెలుగు, తత్వశాస్త్రం, లైబ్రరీ సైన్స్ పూర్తి చేశారు. కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షునిగానూ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కౌన్సిల్ సభ్యుడుగా ఉన్నారు. సినిమాపై అనేక పుస్తకాలను రచించారు. అయన ఆంగ్లం, తెలుగులో వార్తాపత్రికలు, మ్యాగజైన్‌లకు క్రమం తప్పకుండా రచనలు రాస్తారు

'ప్రజాపంపిణీ' బకాయిలు చెల్లించండి

- కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆరేళ్లుగా ఆహార, ప్రజాపంపిణీ శాఖ బకాయిపడిన 1,702 కోట్ల రూపాయల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్ర ఆహార ప్రజా పంపిణీ శాఖ గురువారంనిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పౌం సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఈ మేరకు కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌కు వినతిపత్రం అందచేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ 2012-13 నుంచి 2017-18 వరకు రూ.1,702.90 కోట్లు రూపాయలను కేంద్రం బకాయి పడిందని చెప్పారు. ఆరేళ్లుగా ఈ మొత్తం విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని తెలిపారు. అలాగే 2014-15 గాను తెలంగాణ బకాయి పడిన రూ.963.07 కోట్లను కూడా ఇప్పించాలని కోరారు. వీటికి సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలుమార్లు కేంద్రానికి సమర్పించామన్నారు. వరి ధాన్యానికి వినియోగించే గన్నీ బ్యాగులకు నగదును కేంద్రం చెల్లించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ డిప్యూటీ సెక్రటరీని మంత్రి కోరారు. హమాలీలకు చెల్లించాల్సిన మండి లేబర్ ఛార్జీలు కూడా కేంద్రమే ఇవ్వాలన్నారు. క్వింటాలుకు 22 రూపాయల వంతున కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం 2024-25 వరకూ మండి లేబర్ ఛార్జీలు చెల్లించాల్సి ఉందన్నారు. అనంతరం భారత ఆహార సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ మీనాతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు భేటీ అయ్యారు. బాయిల్డ్ రైస్ ను రాష్ట్రం నుంచి సేకరించాలని మంత్రి కోరారు. బియ్యం సరఫరాకు అవసరమైన ర్యాకుల విషయంలో చాలిచాలనట్టు ఉండడంతో అవస్థలు పడుతున్నామని చెప్పారు.

మిల్లర్ల ముందస్తు దోపిడీ

- కటింగ్ సొమ్ము ముందే వసూలు
- తేమ విషయంలో కొత్త పద్ధతి
- రవాణ ఛార్జీలు మధ్యవర్తులకే
- దగా పడుతున్న ధాన్యం రైతు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ధాన్యం రైతు ముప్పేటా దోపిడీకి గురవుతున్నాడు. మిల్లర్లు, వ్యాపారులు, మధ్యవర్తులు, తిమ్మిని బమ్మిని చేసి రైతులను మోసగిస్తున్నారు. మిల్లర్ల, దళారుల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా రైతు పండించిన మొత్తం ధాన్యాన్ని కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)పై కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతుండగా, తేమ శాతం, రవాణ ఛార్జీల విషయంలో రైతు రొక్కానికి చిల్లులు పెడుతున్నారు మిల్లర్లు, మధ్యవర్తులు. ధాన్యంలో తేమ శాతాన్ని మిల్లర్లు కొత్త పద్ధతుల్లో తమ దోపిడీకి ఉపయోగపెట్టుకుంటున్నారు. ధాన్యంలో 16 శాతం తేమ ఉన్నా రైతుకు పూర్తి ఎంఎస్‌పి చెల్లించాలన్నది ప్రభుత్వ నిబంధన. ఆ పైన 22 శాతం వరకు ఒక్కో పాయింట్‌కు రూ.21 తగ్గించి తీసుకోవాలి. ఇక్కడే మిల్లర్లు మతలబు చేస్తున్నారు. కల్లాల వద్ద, ఆర్‌బికెలలో ప్రభుత్వ సిబ్బంది యంత్రాలతో పరిశీలించినప్పుడు తేమ శాతం 16 శాతమే చూపిస్తోంది. అదే ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసితెళితే అక్కడి ప్రైవేటు మిషన్లు 18 శాతం తేమను చూపెడుతున్నాయి. ఒక్కోసారి 22 శాతం తేమను కూడా చూపిస్తున్నాయి. ప్రభుత్వ ఆర్‌బికెలో జనరేట్ అయిన రికార్డులను మిల్లర్లు ప్రామాణికంగా తీసుకోకుండా తమ యంత్రాలలో చూపించిన తేమ శాతాన్నే ప్రామాణికంగా చేసుకుంటున్నారు. మిల్లర్ల వద్ద ఉన్న యంత్రాల్లో ఎక్కువ తేమ శాతం చూపించేలా ట్యాంపర్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు.

తోలకానికి ముందే..

మిల్లర్లు ధాన్యంలో తేమ శాతాన్ని పెంచి ఎంఎస్‌పికి కోతలు పెట్టడం ఒక రకం దోపిడీ కాగా, కటింగ్ చేసిన సొమ్మును ముందు రైతులు చెల్లిస్తేనే ధాన్యం తీసుకుంటామనడం మరో రకం దోపిడీ.



ఉదాహరణకు తేమ 18 శాతం నమోదైనుకుందాం. అనుమతించిన 16 పాయింట్లకు రెండు పాయింట్లు అదనంగా తేమ ఉంది కాబట్టి ఒక్కో పాయింట్‌కు ఒక కిలో ధాన్యం లేదా రూ.21 కట్ చేస్తున్నారు. 75 కిలోల బస్తాకు రూ.42 కట్ చేస్తున్నారు. గ్రేడ్ 'ఎ' రకం 75 కిలోల బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పి రూ.1,545లో రూ.42 తగ్గిపోతుంది. రైతు 30 బస్తాలు అమ్మితే రూ.1,260 తగ్గుతుంది. ఆ మొత్తాన్నీ రైతు ముందే మిల్లరుకు కట్టాలి. అప్పుడే ధాన్యం తీసుకుంటున్నారు. ఒక వేళ తేమ 22 శాతం ఉంటే బస్తాకు రూ.84 మిల్లరుకు రైతు ముందే కట్టి ధాన్యం తోలాలి. 30 బస్తాలు తోలితే రూ.2,520 ముందే మిల్లర్‌కు చెల్లించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు అకౌంట్‌లోకి ధాన్యం తోలిన మూడు వారాలకు సొమ్ము పడుతుంది. అప్పుడు పూర్తి ఎంఎస్‌పినే రైతు ఖాతాలో పడుతోంది. ముందుగా మిల్లర్లకు కట్టిన సొమ్ము అనధికారిక కప్పం అన్నమాట. కౌలు రైతుల పరిస్థితి మరీ ఘోరం. కౌలు గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) లేని వారే అత్యధికంగా ఉన్నారు. యజమానులు ఇ-కెవైసి చేయించుకున్నారు కనుక ధాన్యాన్ని కౌలు రైతులు అమ్మినా, ప్రభుత్వం నుంచి పడే రొక్కం యజమానుల అకౌంట్‌లో జమ అవుతోంది. యజమాని దయదలిచినప్పుడు కౌల్దారు చేతికి డబ్బులు అందుతాయి. కానీ కటింగ్ అమౌంట్ మాత్రం కౌలు రైతు ముందే మిల్లరుకు చెల్లించి ధాన్యం తోలాలి.

దళారులకు ట్రాన్స్‌పోర్ట్

రైతులు కల్లాల వద్ద నుంచి మిల్లర్ల వద్దకు ధాన్యం తోలడానికి గోనె సంచులు, హమాలీ, రవాణా ఛార్జీల నిమిత్తం కింటాలుకు రూ.57 వంతున ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ ఛార్జీలు రైతుల అకౌంట్‌లో వేస్తామని సర్కారు చెబుతున్నా అది జరగట్లేదు. రైతుల వద్ద నుంచి మధ్యవర్తులు ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేస్తున్నారు. ముందే వాళ్ల రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. దాంతో రవాణా సంబంధిత ఛార్జీలు మధ్యవర్తుల ఖాతాల్లో పడుతున్నాయి. రైతులు మాత్రం ఆ చార్జీలను తమ జేబుల్లోనుంచి ముందే పెట్టుకుంటున్నారు. రైతులు 30 క్వింటాళ్ల ధాన్యం ఇస్తే రూ.1,710 ప్రభుత్వం నుంచి మధ్యవర్తులకు పోతున్నాయి.

అవినీతి, అక్రమాలకు పాల్పడిన మంత్రులు రాజీనామా చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులను, కార్మికులను మోసం చేసి అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్ర మంత్రులు గుమ్మనూరు జయరాం, అంబటి రాంబాబు వెంటనే పదవులకు రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ప్రకటన విడుదల చేశారు.

కర్నూలు జిల్లా అస్పరిలో 2006లో ఇట్టిన ప్లాంటేషన్ కంపెనీ 444 ఎకరాలు కొనుగోలు చేసిందని, కంపెనీ ఎకరాకు 22 వేలు చెప్పి 20 వేలు మాత్రమే రైతులకు ఇచ్చిందని తెలిపారు. రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చిందని, హామీలేవీ నెరవేరకపోవడంతో రైతుల ఆందోళనతో కంపెనీ భూములను రైతులకిప్పిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర మంత్రి జయరాం అధికారంలోకి వచ్చాక ఆ భూములనే కుటుంబ సభ్యుల పేర కొనుగోలు చేయడం రైతులను మోసగించడమేనని తెలిపారు. తాను భూములను కొన్నమాట వాస్తవమేనని మంత్రి స్వయంగా అంగీకరించారని పేర్కొన్నారు. కోర్టు కేసులో ఉన్న భూములను మంత్రి అనుచరులు రైతులతో బలవంతంగా ఎకరాకు నాలుగు వేలతో లీజ్ అగ్రిమెంట్ చేయించుకుని బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ధరకే రైతులకు ఇచ్చేస్తానని ఇప్పుడు ప్రకటించడం రైతులను వంచించడమేనని, ఐటి శాఖకు అటాచ్ అయిన భూములను రైతులకు రాష్ట్ర మంత్రి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బేషరతుగా ఆ భూములను రైతులకు అప్పగించాలని, వారికి దక్కాల్సిన భూములను మంత్రి జయరాం కాజేయడం అమానుషమని పేర్కొన్నారు. అలాంటి మంత్రికి పదవిలో ఉండే అర్హత లేదని వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండు చేశారు.

సత్తెనపల్లిలో హోటల్ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా మృతిచెందిన వారికి వచ్చిన నష్టపరిహారంలో వాటా కోసం రాష్ట్రమంత్రి అంబటి రాంబాబు ప్రాకులాడటం అత్యంత అమానుషమని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆందోళనతో నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చి, వచ్చిన ఐదులక్షల్లో 2.5 లక్షలు డిమాండ్ చేయడం సిగ్గుచేటని వివరించారు. హోటల్ యజమాని కుమారుడు ఖర్చుల కింద రు.2.5 లక్షలు ఇచ్చారని వివరించారు. మంత్రి డబ్బుల కోసం డిమాండ్ చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. ఆ ప్రమాద సమయంలో మరో కుటుంబానికి నష్టపరిహారం కోసం వాటా అడిగానని మంత్రి చెప్పడం ప్రజలను తప్పు దారిపట్టించడమేనని, డబ్బులు వాటా అడిగినట్లు మంత్రి కూడా అంగీకరించినట్లేనని తెలిపారు.

చేసిన తప్పు కప్పిపుచ్చడానికి అబద్దాల మీద అబద్దాలు చెప్పి మసిపూసి మారేడుకాయ చేయడం దుర్మార్గమని విమర్శించారు. వెంటనే నష్టపోయిన కుటుంబానికి పరిహారం ఇవ్వాలని, కార్మికుల కష్టార్జితంలో వాటా అడిగిన మంత్రి రాంబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదని పేర్కొన్నారు. పేద, వెనుకబడినవర్గాలకు చెందిన ప్రజలను, రైతులను స్వయంగా మంత్రులే మోసగించి అవినీతికి పాల్పడడం క్షమించరాని నేరమని, వెంటనే మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ముఖ్యమంత్రి వారిని బర్తరఫ్ చేసి తమ ప్రభుత్వం పారదర్శకంగా వుందని నిరూపించుకోవాలని సూచించారు.

మంటల్లో సజీవ దహనం

- రూ.50 లక్షలు పరిహారం ఇచ్చేందుకు ఫుడ్‌ఫ్యాట్స్ అంగీకారం

ప్రజాశక్తి- తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి)

తాడేపల్లిగూడెం పట్టణ శివారులోని ఫుడ్‌ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ పరిశ్రమలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఆచూకీ తెలియని కుంచనపల్లి గ్రామానికి చెందిన కార్మికుడు గుడిగంట్ల మల్లికార్జునరావు అలియాస్ మల్లి (38) మృతదేహం గురువారం బయటపడింది. ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో ఆయన సజీవ దహనమయ్యారు. మల్లికార్జునరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబానికి నష్టపరిహారం అందించేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకరించింది. అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యం గురువారం ఉదయం ప్లాంట్‌లోకి వెళ్లి గాలింపు చేపట్టగా ఇనుప శిథిలాల కింద గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మల్లికార్జునరావు మృతదేహం కనిపించింది. ఈ విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే మల్లికార్జున రావు మృతి చెందాడని, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో, తహశీల్దార్ కార్యాలయంలో మంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ ప్రశాంతి సమక్షంలో యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల నేతల మధ్య చర్చలు జరిగాయి. మృతుని కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇచ్చేందుకు, ఆయన



మల్లికార్జునరావు (ఫైల్)

భార్యకు ఉద్యోగంతో పాటు పిల్లల ఉన్నత చదువుకు సహకరించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ చర్చల్లో భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు, తహశీల్దార్ శేషగిరి, పరిశ్రమ యజమాని ఒ.పి.గోయెంకా, పరిశ్రమ ప్రతినిధులు జనార్ధన్, కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పట్టణ కార్యదరి కె.రామకృష్ణ, ఫుడ్‌ఫ్యాట్స్ యూనియన్ అధ్యక్షులు టి.గణేశ్వరరావు, కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఎఫ్ఐటియు నాయకులు మూర్తి, భాస్కరరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పలువురు సందర్శన

ప్రమాద స్థలిని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ ప్రశాంతి, ఫోరెన్సిక్ అండ్ సైంటిఫిక్ సెంటర్ జాయింట్ డైరెక్టర్ సురేష్ సందర్శించారు. ప్లాంట్ డిజిఎం సిహెచ్.శాస్త్రిని, యాజమాన్య ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీవ్ర గాయాలతో రాజమండ్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై కొట్టు సత్యనారాయణ ఆరా తీశారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని యజమాన్యాన్ని ఆదేశించారు.



జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- రాజాం సభలో చంద్రబాబు

అనంతలో విద్యార్థి ఆత్మహత్య

- ప్రిన్సిపల్, ఉపాధ్యాయుడు కొట్టడమే కారణం!

• లోపలి పేజీలో..•


రిలయన్స్ చేతికి మెట్రో

- ఒప్పందం విలువ రూ.2,850 కోట్లు

న్యూఢిల్లీ : మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియా వ్యాపారాలను రిలయన్స్ రిటైల్ స్వాధీనం చేసుకోనుంది. ఇందుకోసం రూ.2,850 కోట్లు చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో మెట్రో ఇండియా నెట్‌వర్క్ మొత్తం రిలయన్స్ సొంతం కానుంది. 2003లో క్యాష్ అండ్ క్యారీ బిజినెస్ ఫార్మాట్‌లో మెట్రో ఇండియా ఇక్కడ సేవలు ప్రారంభించింది. మెట్రోకు దేశంలోని ప్రధాన నగరాల్లో హోల్‌సేల్ స్టోర్లను కలిగి ఉంది. రెగ్యులేటరీ, ఇతర సంస్థలు, కేంద్ర ప్రభుత్వ శాఖల ఆమోదం అనంతరం 2023 మార్చి ముగింపు నాటికి ఒప్పందం పూర్తి కానుందని అంచనా. దేశంలోని 21 నగరాల్లో 31 అతిపెద్ద స్టోర్లను కలిగి ఉంది. ఆర్థిక సంవత్సరం 2021-22లో ఈ సంస్థ రూ.7,700 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసింది. చిరు వ్యాపారులను చేరువ కావాలనే తమ లక్ష్యంలో భాగంగా మెట్రో ఇండియా వ్యాపారాన్ని సొంతం చేసుకుంటున్నట్లు రిలయన్స్ రిటైల్ వెంచర్స్ డైరెక్టర్ ఈషా అంబానీ తెలిపారు.

మాస్క్ ధరించడమే మంచిది!

- కోవిడ్‌పై సమీక్షలో ప్రధాని మోడీ
- పరీక్షలు పెంచాలని రాష్ట్రాలకు ఆదేశం



న్యూఢిల్లీ : కోవిడ్ కొత్త వేరియంట్ బిఎఫ్-7 విజృంభిస్తోందన్న కథనాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం వర్చువల్ పద్ధతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మాస్కులు ధరించడం తప్పనిసరి కాకపోయినా..ధరించడమే మంచిదని దేశ ప్రజానీకానికి ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కోవిడ్ నిర్ధారణ పరీక్షలను పెంచాలని ఆదేశించారు. అలాగే జీనోమ్ సీక్వెన్సింగ్‌పై దృష్టి సారించాలని సూచించారు. నిఘాను పటిష్టం చేయాలని సూచించారు. ప్రస్తుతానికి దేశంలో రోజువారీ కేసులు తక్కువగానే ఉన్నాయని, మొత్తం క్రియాశీల కేసులు నాలుగు వేలకు దిగువనే ఉన్నాయని ఈ సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు ప్రధానికి తెలియజేశారు. ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇంట్లో చికిత్స పొందడంతోనే రోగులు కోలుకుంటున్నారని వివరించారు. అయితే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని మోడీ అన్నారు. ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లు, పిఎస్ఎ ప్లాంట్లు, వెంటిలేటర్లు, మానవ వనరులలను సంసిద్ధంగా చేయాలన్నారు. రాబోయే పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కోవిడ్‌ను ఎదుర్కొనే ప్రవర్తనను ఎల్లవేళలా అనుసరించాలని కోరారు. రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, ముందస్తు టీకా డోసులు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయా, పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, నీతి ఆయోగ్ అధ్యక్షులు వికె పాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంతరించిపోయే పక్షి జాతుల జాబితాలో కలివి కోడి, బట్టమేక పక్షి

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

అంతరించేపోయే పక్షి జాతుల జాబితాలో ఆంధ్రప్రదేశ్‌లోని బట్టమేక పక్షి, కలివి కోడి, అలాగే అంతరించేపోయే సరిసృపాల జాబితాలో గోదావరి నదిలో కనిపించే మెత్తని కవచం గల తాబేలు ఉన్నాయని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి అశ్వని కుమార్ చౌబే తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. బట్టమేక పక్షి ఏపితో పాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రల్లో కలిపి కేవలం వంద మాత్రమే ఉన్నాయని, అందులో ఎక్కువ రాజస్థాన్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. కలివి కోడి పక్షులు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీలంకమల్లేశ్వర వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికే పరిమితమయ్యాయి. 2002లో ఆఖరి పక్షి ఫొటో తీశారని ఆ తరువాత వాటి లెక్కకు సంబంధించి సరైన సర్వే లేదని మంత్రి వెల్లడించారు. విపరీతమైన వేటతో మెత్తని కవచం గల తాబేలు కనుమరుగయ్యే దశలో ఉందని తెలిపారు.



పోలవరం దిగువ కాఫర్ డ్యామ్ డయాఫ్రంవాల్ పూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టులో దిగువకాఫర్ డ్యామ్ డయాఫ్రం వాల్ పనులు పూర్తయ్యాయి. 2019లో గోదావరినదికి వచ్చిన వరదలతో ఇసుక భారీగా కోతకు గురికావడంతో ప్రాజెక్టు నిర్మాణ పనులకు తీవ్రమైన అంతరాయం కలిగిన విషయం తెలిసిందే. ఆ ప్రాంతంలో పటిష్టంగా దిగువకాఫర్ డ్యామ్ పనులు పూర్తి చేయాలంటే ముందు డయాఫ్రంవాల్ తప్పనిసరి అని జలవనరులశాఖ నిర్ధారించింది. దీంతో మెఘా కంపెనీ 160 మీటర్ల మేర డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తి చేసింది. జియో బ్యాగులతో ఇసుకను నింపి వైబ్రో కంప్రెసర్ ద్వారా డయాఫ్రంవాల్‌ను పటిష్టపరిచారు. 160 మీటర్ల డయాఫ్రంవాల్‌ను 58 భాగాలుగా విడగొట్టి నిర్మాణ పనులను గురువారం నాటికి పూర్తి చేశామని మెఘా ఇంజనీరింగ్ సంస్థ సిజిఎం ఎం.ముద్దుకృష్ణ మీడియాకు వివరించారు. పూర్తయిన డయాఫ్రంవాల్ పనులను పోలవరం ఎస్ఇ నరసింహమూర్తి, ఇఇ పాండురంగయ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

ఇంధన సంరక్షణలో ఎపి విధానాలు మెరుగు

- ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ డిజి అజయ్ మాథుర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ పొదుపు, సంరక్షణలో ఎపి విధానాలను అనుసరించాలని ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ డిజి అజయ్ మాథుర్ తెలిపారు. ఇంధన భద్రత దిశగా రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డును అందుకున్న రాష్ట్రప్రభుత్వ సంస్థ ఎపిఎస్ఈసిఎంను మాథుర్ అభినందించారు. ఎనర్జీ ఎఫిషియన్సీ మ్యాటర్స్‌నే పుస్తకాన్ని ఎపిఎస్ఈసిఎం సిఇవో చంద్రశేఖర్ రెడ్డికి గురువారం ఢిల్లీలో అందించారు. వాతావరణ మార్పులకు సంబంధించి భారత్ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రతి రాష్ట్రం ఇంధన సామర్థ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని మాథుర్ చెప్పారు. ఎల్ఇడి బల్బుల పంపిణీ, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎల్ఇడి వీధి దీపాల ఏర్పాటు, ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలులో అన్ని శాఖలనూ భాగస్వాములను చేయడం, అన్ని విభాగాల్లోనూ ఇంధన సంరక్షణ సెల్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలను కొనియాడారు. ఇంధన సంరక్షణపై సాధారణ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అలా చేస్తేనే విద్యుత్ డిమాండ్‌తో పాటు కర్బన ఉద్గారాలనూ తగ్గించవచ్చునని సూచించారు.

మాట మార్చడం, మోసం చేయడం చంద్రబాబు నైజం

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాట మార్చడం, మోసాలు చేయడం చంద్రబాబునాయుడి నైజమని వైసిపి ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు వస్తున్నాయనే చంద్రబాబునాయుడు తెలంగాణకు వెళ్లి రెండుకళ్ల సిద్ధాంతంపై మరోసారి మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణాలో బలం నిరూపించి తద్వారా బిజెపితో దగ్గరై ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపితో కలిసి ఎన్నికలకు పోవాలని తహతహతో ఖమ్మంలో సభపెట్టి బలనిరూపణ చేసుకున్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడుకు ఏ విషయంపైనా స్పష్టత లేదని అన్నారు. తెలంగాణాలో బయటకు వెళ్లిన నాయకులను మళ్లీ తెలుగుదేశంలోకి రమ్మంటున్నారని, రాష్ట్రంలో బిజెపి స్లీపర్ సెల్స్ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. డిఎల్ రవీంద్రారెడ్డి పార్టీలో వున్నట్లు ఇప్పుడు ఎందుకు అనుకుంటున్నారో అర్థం కావడం లేదని అన్నారు. చంద్రబాబునాయుడు బటన్ నొక్కితే డిఎల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. మాచర్లలో టిడిపి నేత బ్రహ్మారెడ్డి వల్లే అల్లర్లు జరుగుతున్నాయని అన్నారు. రుషికొండపై కేంద్రం కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కమిటీ ద్వారానైనా అక్కడి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.



పనిచేసే కార్యకర్తలకు ప్రాధాన్యత

- డైరీ ఆవిష్కరణలో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్‌లో ప్రాధాన్యత ఉంటుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి యువనాయకుడు వల్లూరి కిరణ్ రూపొందించిన 'చంద్రన్న సైనికుడు' డైరీని ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు గురువారం ఆవిష్కరించారు. టిడిపికి కార్యకర్తలే బలమని, ఆవిర్భావం నుంచి పార్టీలో యువతకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ జెండా దించకుండా పనిచేస్తున్న కార్యకర్తల సేవలు అమూల్యమైనవని చెప్పారు. డైరీ రూపొందించిన కిరణ్‌ను చంద్రబాబు అభినందించారు. భవిష్యత్‌లోనూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంచాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల నియమకాలకు సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఉద్యోగ వయోపరిమితిని మరో 5 ఏళ్లు పెంచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగేళ్ల తర్వాత ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో చాలామంది అభ్యర్థులు వయస్సు ఎక్కువై అనర్హులుగా మారుతున్నారని వివరించారు. గతంలో నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భాల్లో నోటిఫికేషన్ల మధ్య కాలాన్ని బట్టి వయోపరిమితిని పెట్టేవారని తెలిపారు. ప్రస్తుతం అభ్యర్థుల వయోపరిమితి 27 సంవత్సరాలుగా ప్రకటించడంతో లక్షలాది మంది నిరుద్యోగులు వయస్సు మీరి అనర్హులుగా మిగిలిపోయే ప్రమాదముందని తెలిపారు.

పాఠశాల ఆవరణలో ఆఫీసుల్ని కూల్చేయాలా?

- రూ.40 కోట్ల ఖర్చును ఎవరి నుంచి వసూలు చేయాలి?
- ఏ విషయమో తేల్చుతామన్న హైకోర్టు
- విచారణకు హాజరైన సీఎస్ జవహర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు



ప్రజాశక్తి, అమరావతి

హైకోర్టు ఆదేశించిన తర్వాత కూడా ప్రభుత్వ పాఠశాల ఆవరణాల్లో రైతు భరోసా, హెల్త్ సెంటర్స్, గ్రామ సచివాలయాల నిర్మాణాలు చేయడంపై న్యాయమూర్తి జస్టిస్ బి దేవానంద్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విచారణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకష్ణ ద్వివేదీ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గురువారం స్వయంగా హాజరయ్యారు. ఆ నిర్మాణాల విషయంపై ఏం చర్యలు తీసుకునేదీ అఫిడవిట్ దాఖలు చేయాలని సీఎస్‌ను హైకోర్టు ఆదేశించింది. అఫిడవిట్ చూశాక నిర్మాణాలను ఏం చేయాలో తేల్చుతూ ఉత్తర్వులు ఇస్తామని చెప్పింది. కూల్చేయాలా లేక పాఠశాలల వినియోగానికి కేటాయించాలా, నిర్మాణాలు చేసినందుకు ఖర్చు చేసిన రూ.40 కోట్లను ఆయా శాఖల అధికారుల నుంచి వసూలు చేయాలా.. వంటి అంశాలపై తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల ఆవరణల్లో ఇతర అవసరాలకు నిర్మాణాలు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను హైకోర్టు గురువారం మరోసారి విచారించింది. పాఠశాలల ప్రాంగణాల్లో ఇతర నిర్మాణాలు చేయరాదన్న ఉత్తర్వులు హర్షించదగ్గవని సీఎస్ జవహర్‌రెడ్డి చెప్పారు. 67 చోట్ల గ్రామ సచివాలయాలు, రైతు భరోసా సెంటర్ల నిర్మాణాలు జరిగాయని, అందులో 57 నిర్మాణాలను పాఠశాల అవసరాలకే ఇచ్చేశామని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వాటిని నిర్మించాక నాడు%u%నేడు పథకం కిందకు మార్చామని తెలిపారు. పలు శాఖల వ్యవహారం కాబట్టి కొంత జాప్యం అయ్యిందని, క్షమించాలని కోరారు. ఆ పథకం నిధులతో నిర్మాణాలు చేయవచ్చునని హైకోర్టు ప్రశ్నకు సమాధానంగా మరో అధికారి ద్వివేదీ జవాబు చెప్పారు. జీతాల కోసం టీచర్లు వీధుల్లోకి రావడం ఇటీవల కాలంలో ఇదేనని హైకోర్టు వ్యాఖ్యానించగా, సీఎస్ కల్పించుకుని తన చిన్నతనంలో జీతాల కోసం ఉపాధ్యాయులు ఆందోళన చేశారని తెలిపారు. బిల్లుల చెల్లించాలని పలువురు కోర్టుకు రాకుండా చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని హైకోర్టు సూచన చేసింది. హాస్టల్స్ విషయంపై కూడా శ్రద్ధ తీసుకోవాలని సలహా ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని ఒక హాస్టల్‌ను వెళ్లినప్పటి అనుభవాలను వివరించింది. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో నిర్మాణాలపై తీసుకున్న చర్యలు చెప్పాలని ఆదేశిస్తూ విచారణను జనవరి 20కి వాయిదా వేసింది.

ఉద్యోగ, ఉపాధ్యాయ బకాయిలపై 26న ధర్నాలు

- ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన బకాయిలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎపిటిఎఫ్ వెల్లడించింది. అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు నెలవారీగా దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ క్లెయిమ్స్, లోన్స్ బకాయిలు, ఆర్జిత సెలవులను నగదు రూపంలో రావాల్సిన బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఏడు డిఎల బకాయి, కొత్త డిఎల మంజూరు తదితర బకాయిలతో పాటు ఒకటో తేదీన వేతనాలు మంజూరు చేయాలని కోరారు. కేంద్రప్రభుత్వం తెలిపిన విధంగా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 50 వేల ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అసంబద్ధ, అశాస్త్రీయమైన తరగతుల మెర్జింగ్ చేయకూడదని, సిఫార్సు బదిలీల ఆలోచనను విరమించుకోవాలని కోరారు.

జనవరి 2 నుంచి సమ్మేటీవ్-1 పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యార్థులకు జనవరి 2 నుంచి సమ్మేటీవ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి ప్రతాప్ రెడ్డి గురువారం విడుదల చేశారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జనవరి 2 నుంచి 10వ తేది వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు జనవరి 4 నుంచి 6వ తేది వరకు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు గణితం, జనరల్ సైన్స్ పరీక్షలకు రాష్ట్రప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల్లో ఉన్న ప్రశ్నపత్రాలను తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన అన్ని సబ్జెక్టులు, అన్ని తరగతులకు డిసిఇబి ద్వారా ముద్రించబడిన కామన్ ప్రశ్నపత్రాల ద్వారా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.

'విద్యుత్' సమస్యలపై వినియోగదారుల సమావేశం

- సిపిడిసిఎల్ సిఎండి పద్మజనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (ఎపిసిపిడిసిఎల్) పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై వినియోగదారులతో సమావేశం నిర్వహిస్తున్నామని సంస్థ సిఎండి జె పద్మజనార్ధన రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల్లో సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయ పరిధిలో ఈ సమావేశం ఉంటుందని తెలిపారు. ప్రతి నెలా మొదటి గురువారం ఒంగోలు సర్కిల్‌లో, రెండో గురువారం గుంటూరు సర్కిల్‌లో, మూడో గురువారం విజయవాడ సర్కిల్‌లో ఉదయం పూట 'కన్జ్యూమర్ మీట్' కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసులకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులు, ప్రభుత్వం తరపున ఎస్‌సి, ఎస్‌టి ఇతర రాయితీలు రానివారు, విద్యుత్ వల్ల సమస్యలుంటే దరఖాస్తు సమర్పించి పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. స్వీకరించిన అభ్యంతరాలు, ఫిర్యాదులపై అదేరోజు మధ్యాహ్నం సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు.

సిఎండి పదవి కాలం పొడిగింపు

ఎపిసిపిడిసిఎల్ సిఎండి జె పద్మజనార్ధన్ రెడ్డి పదవీకాలాన్ని రాష్ట్రప్రభుత్వం పొడిగించింది. ఇందుకు సంబంధించిన జిఓను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం విడుదల చేశారు. ఈ నెల 20తో ముగిసిన ఆయన పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించారు. 2019 డిసెంబర్ 12న జనార్ధన్ రెడ్డిని సిఎండిగా ప్రభుత్వం నియమించింది.

విద్యుత్ శాఖకు 'ఎనార్షియా' అవార్డులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర విద్యుత్‌శాఖ మూడు ఎనార్షియా అవార్డులను దక్కించుకుంది. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు, అభివృద్ధి అనే అంశంలో ఒక అవార్డును, దేశంలో ఉత్తమ ప్రసార ప్రయోజనంలో మరో అవార్డులను గెలుచుకుంది. ఉత్తమ పునరుత్పాదక విద్యుత్ విభాగంలో ఎపి పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ రాజస్థాన్‌తో కలిసి మరో అవార్డు గెలిచింది. ఎనార్షియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ ఈ కార్యక్రమంలో ఈ అవార్డులను అందుకుంది. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజాయనంద్, ట్రాన్స్‌కో సిఎండి బి శ్రీధర్ ఈ అవార్డులను అందుకున్నారు.

నేటి నుంచి ప్రపంచ తెలుగు రచయితల మహాసభ

- హాజరుకానున్న 1500 మంది ప్రతినిధులు
- 100కిపైగా గ్రంథాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ మొగల్రాజపురంలోని సిద్దార్థ ఆడిటోరియంలో ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభ శుక్ర, శనివారం జరగనుంది. ఇందుకు సంబంధించి సిద్దార్థ ఆడిటోరియంతోపాటు కళాశాల ప్రాంగణంలో వేదికలను సిద్ధం చేశారు. సిద్దార్థ కళాశాల ప్రాంగణాన్ని రాజరాజ నరేంద్రుడి సభా ప్రాంగణంగా నామకరణం చేశారు. కళాశాల ప్రాంగణంలోని వేదికలకు ఆదికవి నన్నయ్య, నందమూరి తారకరామారావు, పివి నరసింహారావు పేర్లు పెట్టారు. ఈ మహాసభకు విదేశాల నుంచి సుమారు 150 మంది ప్రతినిధులు, 1500 మంది రచయితలు హాజరుకానున్నారు. శుక్రవారం ఉదయం పది గంటలకు ఆదికవి నన్నయ్య వేదికను మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రారంభించనున్నారు. గౌరవ అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి, సరస్వతీ సమ్మాన్ పురస్కారాల గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిబొట్ల ఆనంద్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ ప్రారంభ సభకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు నందమూరి తారకరామారావు వేదికపై 'ఉపాధ్యాయులు - భాషా పరిరక్షణ' అనే అంశంపై సదస్సు జరగనుంది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు హాజరుకానున్నారు. రాత్రి ఎనిమిది గంటలకు పి.వి.నరసింహారావు వేదికపై యువ కవి సమ్మేళనం జరగనుంది. ఈ మహాసభల్లో వందకి పైగా గ్రంథాలను ఆవిష్కరించనున్నట్లు ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్, అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు తెలిపారు.



అనంతలో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- అనంతపురం సిటీ


హరికృష్ణ (ఫైల్)

ప్రిన్సిపల్, ఉపాధ్యాయుడు కొట్టాడన్న మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన విద్యార్థి కుటుంబసభ్యుల కథనం ప్రకారం... అనంతపురం నగరంలోని సాయినగర్‌లో రామన్ స్కూల్ ఉంది. కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ (14) డే స్కాలర్‌గా ఈ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. గురువారం సాయంత్రం పాఠశాల ముగిశాక ఇంటికి వచ్చాడు. ఎవరితోనూ మాట్లాకుండా మౌనంగా ఉన్నాడు. ఓ గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. అనంతరం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారుడు ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులు లోపలికెళ్లి చూడగా, అప్పటికే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. హరికృష్ణ రాసిన ఓ లేఖ ఆ గదిలో లభ్యమైంది. పాఠశాలలో తనను ఉపాధ్యాయుడు, ప్రిన్సిపల్ కొట్టడంతో తాను చనిపోవాలనుకున్నట్టు ఈ లేఖలో ఉంది. తమ కుమారుడి మరణానికి కారణమైన ప్రయివేటు పాఠశాల వద్ద తల్లిదండ్రులు, వారి బంధువులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయుడిని, ప్రిన్సిపల్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు పలు విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. సమాచారం తెలుసుకున్న మండల విద్యా శాఖాధికారి వెంకటరమణ పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలను సీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో, విద్యార్థి కుటుంబసభ్యులు ఆందోళన విమర్శించారు. ఆందోళనకు మద్దతు తెలిపిన వారిలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థి సంఘం, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఉన్నారు.

మీటర్ల పేరుతో రైతులకు ఉరితాళ్లు : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మోటార్లకు మీటర్ల పేరుతో రైతుల మెడలకు సిఎం వైఎస్ జగన్ ఉరితాళ్లు బిగిస్తున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జివి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూమ్ యాప్ ద్వారా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రం ఇచ్చే అప్పుల కోసం స్మార్ట్ మీటర్ల పేరుతో జగన్ రైతుల్ని ఇబ్బందిపెట్టడడం అన్యాయమని విమర్శించారు.

పన్ను కట్టకపోతే కబ్జా చేస్తారా: రఫీ

పన్ను కట్టకపోతే ప్రజల స్థలాలు కబ్జాచేస్తారా అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఖాళీ స్థలాలు కనిపిస్తే పన్నులు కట్టాలని లేదంటే సచివాలయాలు, వైసిపి కార్యాలయాలు నిర్మిస్తామని బెదిరిస్తున్నారని విమర్శించారు.

రిషికొండపై కమిటీలో రాష్ట్ర అధికారులు వద్దు

- హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి


విశాఖలోని రిషికొండ తవ్వకాలపై సర్వే చేసే కమిటీలో పూర్తి కేంద్ర ప్రభుత్వ అధికారులే ఉండాలని హైకోర్టు ఆదేశించింది. పనులు చేసేది రాష్ట్ర ప్రభుత్వమే కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ముగ్గురూ కమిటీలో ఉండేందుకు వీల్లేదని తేల్చింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్) నియమించిన కమిటీని నియమించింది. ఎంవోఈఎఫ్ ఇంటిగ్రేటెడ్ రీజినల్ ఆఫీస్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషినోగ్రఫీ, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులకు చెందిన అధికారులకు కమిటీలో స్థానం కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ శాఖలకు చెందిన అధికారులతో రెండు వారాల్లో కమిటీని ఏర్పాటు చేయాలని ఎంవోఈఎఫ్‌ను చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యలతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. రిషికొండ తవ్వకాలపై జనవరి 31 నాటికి కమిటీ నివేదిక ఇవ్వాలంది. విచారణను ఫిబ్రవరి 1కి వాయిదా వేసింది. యందాడలోని సర్వే నెంబర్ 19 పరిధిలోని కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో చెట్ల నరికివేత, భూమి తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకష్ణ వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ (ఎంఓఈఎఫ్) అనుమతులకు, విశాఖపట్నం పట్టణ ప్రాంతాభివద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని పిటిషనర్ల వాదన. అనుమతులకు విరుద్ధంగా కొండను తవ్వేశారని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవది కేఎస్ మూర్తి చెప్పారు.

దీంతో అధ్యయనానికి కమిటీ వేయాలని హైకోర్టు నిర్ణయించింది. ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఇద్దరు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ వేయడంపై లాయర్ అభ్యంతరం చెప్పారు. దీంతో ఆ కమిటీలో మొత్తం కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులే ఉండాలని గురువారం హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను ఫిబ్రవరి 1కి వాయిదా వేసింది.

'స్టీల్' పరిరక్షణకు ఎన్ని రోజులైనా పోరాటం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకునేందుకు ఎన్ని రోజులైనా పోరాటం కొనసాగిస్తామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 679వ రోజుకు చేరాయి. దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులను ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు వరసాల శ్రీనివాసరావు, డివి.రమణారెడ్డి, శ్రీనివాసులు నాయుడు మాట్లాడారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోన్న ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడం తగదన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ అంశంపై దుందుడుకుగా ముందుకెళ్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఉక్కు కర్మాగార పరిరక్షణకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. దీక్షల్లో సిఎంఎం, ఎల్ఎంఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు, పోరాట కమిటీ నాయకులు మోహన్‌బాబు, త్రినాథ్, శ్రీనివాస్, జి.ఆనంద్, రమణ, వెంకటేశ్వర్లు కూర్చున్నారు.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్

26 ప్రాజెక్టులకు 'గ్రీన్' సిగ్నల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో 26 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు ఇచ్చినట్లు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే తెలిపారు. రాజ్యసభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2019-20 నుంచి 2021-22 మధ్య ఏపిలో 20 ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ అనుమతులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపామని, 26 ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ అనుమతులకు తుది ఆమోదం తెలిపామన్నారు. అలాగే దేశంలోని 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1,486 ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం, 2,819 ప్రాజెక్టులకు తుది ఆమోదం తెలిపామని తెలిపారు.

ఖేలో ఇండియాలో ఒక్కరికీ శిక్షణ ఇవ్వలేదు !

ఆంధ్రప్రదేశ్‌లో ఖేలో ఇండియా పథకం కింద ఈ ఏడాది ఒక్కరికంటే ఒక్కరికీ కూడా శిక్షణ ఇవ్వలేదని కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకుర్ ప్రకటించారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ పథకం కింద 2022-23లో ఏపిలో ఒక్క అథ్లెట్‌కి కూడా శిక్షణ ఇవ్వలేదన్నారు. తెలంగాణలో మాత్రం 74 మందికి, దేశవ్యాప్తంగా 1,709 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ ఏడాది నిర్మించింది 4 కిలోమీటర్లే

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాలను కలుపుతూ జాతీయ రహదారులు ఏడాదిలో కేవలం నాలుగు కిలో మీటర్ల మేర మాత్రమే నిర్మించినట్లు లోక్‌సభలో కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలో 18 కిలో మీటర్లు మేర నిర్మించినట్లు తెలిపారు.

ఆక్రమణలో 25,211 హెక్టర్ల అటవీ భూమి

ఆంధ్రప్రదేశ్‌లో 25,211.11 హెక్టర్ల అటవీ భూమి ఆక్రమణలో ఉందని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే రాజ్యసభలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 11,41,906 హెక్టార్లు, తెలంగాణలో 5,68,880 హెక్టార్లలో చిత్తడి భూములు ఉన్నాయని వైసిపి ఎంపి ఆళ్ల అయోధ్యరామి రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.

- రుషికొండపై పర్యాటకాభివృద్ధి ప్రాజెక్టుగానూ 3.88 ఎకరాల్లో పనులకు మాత్రమే పర్యావరణ అనుమతులు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. 19967.97 చదరపు మీటర్లలో నిర్మాణాలకే అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు.
- దేశంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఐదు రాష్ట్రాల్లో అటవీ విస్తీర్ణం పెరిగిందని చౌబే తెలిపారు. అటవీ విస్తీర్ణం పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్‌లో 647 చదరపు కిలోమీటర్లు, తెలంగాణలో 632 చదరపు కిలోమీటర్లు మేర అటవీప్రాంతం పెరిగిందని తెలిపారు.

338 కోర్టుల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం లేదు..

వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం లేని కోర్టులు ఆంధ్రప్రదేశ్‌లో 338, తెలంగాణలో 311 ఉన్నాయని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. వైసిపి ఎంపి నిరంజన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

సింహాచలం ఆలయ అభివృద్ధికి రూ.54 కోట్లు

ప్రసాద్ పథకంలో సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి రూ. 54.04 కోట్ల విలువైన పనులకు ఈ నెల 14న పాలనపరమైన ఆమోదం తెలిపినట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. టిడిపి ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

మూడేళ్లలో 6,56,529 ఇళ్లు నిర్మాణం పూర్తి

ఆంధ్రప్రదేశ్‌లో గత మూడేళ్లలో 6,56,529 ఇళ్లు నిర్మాణం పూర్తి అయినట్లు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి కుశాల్ కిషోర్ తెలిపారు. లోక్‌సభలో వైసిపి ఎంపిలు లావు శ్రీకృష్ణదేవరాయలు, బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2019-20 నుండి 2021-22 డిసెంబర్ 12 నాటికి పిఎంఎవై-యు ఆంధ్రప్రదేశ్‌లో 20,74,770 ఇళ్లు మంజూరు కాగా, 19,19,301 ఇళ్లు గ్రౌండింగ్ కాగా, ఇందులో 6,56,529 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.

పని భద్రత కోసం పోరు

- సిఆర్‌డిఎను ముట్టడించిన రాజధాని పారిశుధ్య కార్మికులు
- అధికారుల హామీతో ఆందోళన విరమణ


సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజధాని పారిశుధ్య కార్మికులు ఆందోళన బాటపట్టారు. పని భద్రత కల్పించాలంటూ, వేతన బకాయిల చెల్లించాలంటూ రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయాన్ని గురువారం ముట్టడించారు. సిఆర్‌డిఎ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కార్యాలయం బయటే కార్మికులు బైఠాయించారు. రాజధాని ప్రాంత కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి తగదని, జనవరి 1వ తేదీ నుండి కార్మికులను పనుల్లో నుండి తొలగించకుండా కొనసాగించాలని, పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. కార్మికుల ఆందోళనతో దిగొచ్చిన సిఆర్‌డిఎ డైరెక్టర్ షర్మిల కార్మిక సంఘాల నేతలతో చర్చించారు. తక్షణమే రెండు మాసాల పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పనిలో కొనసాగించే విషయంపై ప్రభుత్వానికి నివేదిస్తామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా కార్మికులు ఆందోళన విరమించారు. ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ...

రాజధాని అమరావతి పేదలు, కార్మికుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపుతో వ్యవహరిస్తోందని అన్నారు. రాజధానిలో నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కార్మికులు పనులు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చివరకు కార్మిక కుటుంబాలకు రాజధాని పెన్షన్ రద్దు చేయడంతో అన్ని రకాలుగా కార్మికులు నష్టపోయారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జోక్యం చేసుకొని రాజధాని పారిశుధ్య కార్మికులను వచ్చే ఏడాది జనవరి నుంచి పనిలో కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 27న రాష్ట్ర సచివాలయం లేదా విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద నిరవధిక ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజి, నేతలు ఎం రవి, భాగ్యరాజు, లక్ష్మణరావు, సుశీల తదితరులు పాల్గొన్నారు.



ధర్మారెడ్డి, చెవిరెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న సిఎం

ధర్మారెడ్డి, చెవిరెడ్డి కుటుంబాలకు సిఎం పరామర్శ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి, తిరుపతి సిటీ

తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. టిటిడి ఇఒ కుమారుడు చంద్రమౌళిరెడ్డి గుండెపోటుతో బుధవారం మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం కారుమంచాల స్వగ్రామంలో జగన్మోహన్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకుముందు చంద్రమౌళిరెడ్డి అంత్యక్రియ లను కారుమంచాల గ్రామంలో కుటుంబసభ్యులు నిర్వహించారు. నంద్యాల నుంచి తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తుమ్మలగుంటకు సిఎం చేరుకున్నారు. రెండురోజుల క్రితం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తండ్రి సుబ్రహ్మణ్యం మరణించిన విషయం విదితమే. సిఎం వెంట రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, నంద్యాల ఎంపి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్

గవర్నర్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - విశాఖపట్నం

రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఒకరోజు పర్యటనలో భాగంగా గురువారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు నగర మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రభుత్వ అతిథి గృహానికి గవర్నర్ చేరుకున్నారు. ఆయనకు అక్కడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణ్‌రెడ్డి, తహశీల్దారు శ్యాంప్రసాద్ స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తన పనులు ముగించుకొని మధ్యాహ్నం 3.30 గంటలకు విజయవాడకు తిరుగు ప్రయాణమయ్యారు.

డాక్టర్ బొమ్మారెడ్డి సూర్యమోహన్ ఇక లేరు

నేడు విజయవాడలో అంత్యక్రియలు

(ప్రజాశక్తి-అమరావతి బ్యూరో)

'ప్రజాశక్తిమంతుడు' వి ఆర్ బొమ్మారెడ్డి కుమారుడు, ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ బి.సూర్యమోహన్ గురువారం ఉదయం బెంగళూరులో గుండెపోటుతో మరణించారు. ఆయన వయసు 78 సంవత్సరాలు. ఆయనకు భార్య డాక్టర్ అరుణకుమారి (గైనకాలజిస్టు), కుమారులు భాస్కర్, చందు ఉన్నారు. కుమారులిద్దరూ సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. సూర్యమోహన్‌కు ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. వారిలో ఒకరు అమెరికాలో ఉండగా, మరొకరు హైదరాబాద్‌లో ఉన్నారు. సూర్య మోహన్ దంపతులిరువురూ భారతీయ రైల్వేలో సుదీర్ఘకాలంపాటు వైద్యులుగా సేవలందించారు.. చీఫ్ మెడికల్ డైరెక్టర్‌గా పనిచేసి రిటైరయిన డాక్టర్ సూర్యమోహన్ విజయవాడలోని సీతారాం పురంలో ఉంటూ ఉచిత వైద్య సేవా శిబిరాల్లో చురుగ్గా పాల్గొనేవారు. బొమ్మారెడ్డి పేరిట ప్రజాశక్తి నెలకొల్పిన ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఆయన ఇతోధికంగా ఆర్థిక తోడ్పాటునందించారు. బొమ్మారెడ్డి శతజయంతి సందర్భంగా జర్నలిస్టుల ఆటల పోటీలు నిర్వహించారు.. సూర్యమోహన్ దంపతులిరువురూ గత మూడేళ్లుగా బెంగళూరులోని తమ కుమారుల వద్ద ఉంటున్నారు. గురువారం ఉదయం ఆయనకు గుండె నొప్పిరావడంతోఅక్కడికక్కడే కుప్పకూలిపోయారు.



ఆయన భౌతిక కాయాన్ని విజయవాడలోని సీతారాంపురం (కస్తూరి భాయి పేట దగ్గర)లో స్వగృహానికి తీసు కొస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. .డాక్టర్ సూర్యమోహన్ పుట్టింది కృష్ణా జిల్లా తేలప్రోలు. పాఠశాల, కళాశాల విద్య విజయవాడలోను, వైద్య విద్య గుంటూరులోను సాగించారు.

పలువురి సంతాపం

డాక్టర్ సూర్య మోహన్ మృతికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, పార్టీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి. మధు, సాహితీ స్రవంతి రాష్ట్ర కన్వీనర్ తెలకపల్లి రవి, ప్రజాశక్తి సంపాదకులు బి తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ వై అచ్యుతరావు, ప్రజాశక్తి మాజీ సంపాదకులు ఎస్ వినయకుమార్ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియజేశారు. అభ్యుదయ భావాలు, సేవాదృష్టి కలిగిన డాక్టర్ సూర్యమోహన్, ఆయన భార్య అరుణ కమ్యూనిస్టు నేతల కుటుంబాలకు అమూల్యమైన సేవలందించారని వారు కొనియాడారు.

స్మార్ట్‌మీటర్లపై విషప్రచారం వద్దు : మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

స్మార్ట్ మీటర్ల విషయంలో అసత్యప్రచారాలు చేస్తున్న సంస్థలపై రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. విషప్రచారం చేసేవారు టెండర్లు దాఖలు చేయొచ్చని చురకలంటించారు. తిరుపతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్మార్ట్‌మీటర్లపై పత్రికల్లో వస్తున్న వార్తలను ఖండించారు. సాధారణంగానే స్మార్ట్ మీటర్లలో అనేక సదుపాయాలు ఉండడంతో ధర ఎక్కువగా ఉంటుందని, వాటిని మామూలు మీటర్లతో పోల్చి ధర ఎక్కువని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం (ఆర్‌డిఎస్‌ఎస్) కింద ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. షిర్డీసాయి ఎలక్ట్రికల్ వర్క్సుకు ఈ కాంట్రాక్టును అప్పగించామని వార్త రాశారని, అలాంటిదేమీ లేదని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని, ఎవరైనా ఈ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. త్వరలోనే రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తుపాన్‌తో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం

ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాండూస్ తుపానుతో దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి గురువారం వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్‌కు గురువారం లేఖ రాశారు. రైతులకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మాండూస్ రాష్ట్రంలో రైతాంగానికి తీరని నష్టాన్ని కలిగించిందని తెలిపారు. భారీ వర్షాలతో వేలాది ఎకరాల్లో రైతులు వేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వివరించారు. కోత కోసి ఓదెల్లో ఉన్న వరి, ఆరబోసిన ధాన్యం రాసులు తడిసిపోయి రంగుమారే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దెబ్బతిన్న పంటల రైతులను గుర్తించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సూచించారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వ్యవసాయ, రెవెన్యూశాఖల అధికారులు పరిశీలించి



నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులను గుర్తించాలని తెలిపారు. వారికి ప్రభుత్వం నుంచి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు దెబ్బతిన్న గ్రామాలకు సంబంధించిన వివరాలతో కూడిన వినతిపత్రాలను సంఘం జిల్లా కమిటీలు, స్థానిక కమిటీలు జిల్లా కలెక్టర్లు, మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందించినట్లు వివరించారు. వివిధ జిల్లాల్లో దెబ్బతిన్న పంటల వివరాలను ఆ లేఖలో వివరించారు.

స్మార్ట్ మీటర్ల కొనుగోలు నిలిపివేయాలి

స్మార్ట్ విద్యుత్ మీటర్ల కొనుగోలు నిలిపివేయాలని డిమాండు చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై భారం వేస్తూ రాష్ట్ర ఖజానాకు గండికొడుతున్న ప్రభుత్వ వైఖరిని పునరాలోచించుకోవాలని సూచించారు. కేంద్రప్రభుత్వం విద్యుత్ రంగంలో రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యుత్ సవరణ బిల్లు-2022ను తీసుకొచ్చిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏ కొత్తచట్టం తెచ్చినా బిజెపి పాలిత రాష్ట్రాల కంటే ముందే అమలు చేసి నరేంద్రమోడీ మన్ననలు పొందేందుకు తాపత్రయపడే వ్యక్తి సిఎం వైఎస్ జగన్ అని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కోసం చేస్తున్న హడావుడితో రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు, కోట్లమంది గృహ విద్యుత్ వినియోగదారులపై విపరీతమైన భారం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాపై పెద్దఎత్తున భారం పడనుందని తెలిపారు.



సోషల్ మీడియాకు దూరంగా ఉండండి

విద్యార్థినులకు సూచించిన ఐద్వా నేత రమాదేవి

ప్రజాశక్తి - చీరాల (ప్రకాశం)

సోషల్ మీడియాకు విద్యార్థినులు దూరంగా ఉండాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి సూచించారు. 'విద్యార్థినులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం ప్రకాశం జిల్లా చీరాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ..సాంకేతిక పరిజ్ఞానం నూతన మేధస్సును పెంపొందించే విధంగా ఉండాలన్నారు. అయితే సోషల్ మీడియా, సినిమాల ప్రభావాల వల్ల మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై లైంగిక వేధింపులు అధికమయ్యాయని తెలిపారు. ఆత్మరక్షణ, మనోధైర్యాన్ని పెంపొందించుకొని ఆకతాయిల బారిన పడకుండా విద్యార్థినులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్ క్లాసుల పేరుతో విద్యార్థినులు ఇంటర్నెట్ మాయాజాలంలో పడరాదన్నారు. సోషల్ మీడియాలో అపరిచితుల పరిచయాల కారణంగా ప్రమాదాల బారిన పడి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రమాదకరమైన యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్య, బాలికల విభాగం జిల్లా సభ్యురాలు నాగలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

చైనాతో దూరం మనకే నష్టం

- వాణిజ్య ఆంక్షలతో భారత్‌కే విఘాతం
- వృద్ధి రేటుకే దెబ్బ
- నీతి అయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ హెచ్చరిక



న్యూఢిల్లీ : చైనాతో భారత్ వాణిజ్య సంబంధాలను రద్దు చేసుకుంటే మనకే అధిక నష్టమని నీతి అయోగ్ మాజీ ఛైర్మన్ అరవింద్ పనగారియా అన్నారు. సరిహద్దు అంశంలో ఇరు దేశాల మధ్య చోటు చేసుకుంటున్న ఘర్షణ వైఖరీ నేపథ్యంలో చైనాతో వాణిజ్య సంబందాలను తెగదెంపులు చేసుకోవాలనే ఉద్దేశ్యాలను ఆయన తప్పుబట్టారు. పనగారియా ప్రస్తుతం కొలంబియా యూనివర్శిటీలో ఆర్థిక శాస్త్రం ప్రొఫెసర్‌గా ఉన్నారు. నీతి అయోగ్ తొలి వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. చైనాతో వాణిజ్య బంధాన్ని వదులుకుంటే భారత ఆర్థిక వద్ధిరేటు పడిపోనుందని హెచ్చరించారు. పొరుగు దేశంతో సంబందాలను రద్దు చేసుకునే దానికి బదులుగా బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాలతో ఉచిత వాణిజ్య ఒప్పందాలను చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో చైనాతో వాణిజ్య యుద్ధానికి దిగితే దేశ ఆర్థిక వద్ధిని త్యాగం చేయాల్సి వస్తుందన్నారు. "సరిహద్దుల్లో చొరబాట్లకు ప్రతీకారంగా చైనాను వాణిజ్యపరమైన ఆంక్షలతో శిక్షించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తే ఆ దేశమేమీ ఊరికే చూస్తూ కూర్చోదు. అమెరికా వంటి అగ్రదేశాలు ఆంక్షలు విధించినప్పుడు దాని స్పందన ఎలా ఉంటుందో ప్రపంచానికి చాటి చెప్పింది. రష్యాపై ఆంక్షలు విధించినందుకు ఇప్పుడు యూరప్ భారీ మూల్యమే చెల్లించుకుంటోంది" అని పనగరియా గుర్తు చేశారు.

"చైనా ఆర్థిక వ్యవస్థ 17 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.. భారత ఆర్థిక వ్యవస్థ కేవలం మూడు ట్రిలియన్ డాలర్లుగానే ఉంది. ఈ నేపథ్యంలో చైనాపై భారత్ విధించే ఆంక్షల కంటే.. భారత్‌పై చైనా విధించే ఆంక్షల ప్రభావమే ఎక్కువగా ఉంటుంది. అమెరికా లాంటి పెద్ద దేశమే ఇటీవల చైనా, రష్యాపై విధించిన ఆంక్షల నుంచి పెద్దగా ఫలితం పొందలేదు. భారత్ దిగుమతి చేసుకునే అనేక వస్తువుల్ని చైనా మాత్రమే తక్కువ ధరకు ఇస్తుంది." అని పనాగరియా పేర్కొన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి) వద్ద ఈ నెల 9న ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనేక మంది వాణిజ్య ఒప్పందాలపై సరైనా అవగాహన లేక చైనాతో వ్యాపారాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో పనాగరియ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

ఎన్నికలప్పుడే పొత్తుల నిర్ణయం : ఆలపాటి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనేది తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలోనే నిర్ణయిస్తారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేనతో పొత్తు ఖరారుపై ఎన్నికల ముందే సమీకరణలు జరుగుతాయన్నారు. పోలీసు వ్యవస్థను తమ మోచేతి నీళ్ల తాగించే విధంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. పరిపాలనంతా రౌడీలు, గుండాలకు అడ్డాగా మారిందనడానికి మాచర్ల ఘటనే ఉదాహరణని ఆరోపించారు. పల్నాడులో విధ్వంసానికి పాల్పడిన వారిని వదిలేసి టిడిపి వారిపై హత్యాయత్నం కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి అంబటి రాంబాబు మీడియా ముందు చెప్పే మాటలకు, వెనక చేస్తున్న చేష్టలకు పొంతన ఉండదని విమర్శించారు. బిడ్డని కోల్పోయిన తల్లిదండ్రులకు ఇచ్చే పరిహారంలోనూ కమీషన్ అడిగిన మంత్రిని తన చరిత్రలో ఎక్కడా చూడలేదన్నారు.

మార్కెట్లకు కరోనా గుబులు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లకు కరోనా గుబులు పట్టుకుంది. వైరస్ భయాలకు తోడు ద్రవ్యోల్బణం మరింత పెరగొచ్చనే అంచనాల్లో వరుసగా మూడో రోజూ సూచీల నష్టాలు చవి చూశాయి. గురువారం అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ 241 పాయింట్లు కోల్పోయి 60,826కు పడిపోయింది. ఇదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 72 పాయింట్లు తగ్గి 18,127 వద్ద ముగిసింది.

సంపాదకీయం

వివాదాస్పద బైజూస్!

ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విప్లవం తెస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబుల్లో లోడ్ చేసిన స్టడీ మెటీరియల్ నాణ్యత, వాటి కొనుగోలు వ్యవహారం, బైజూస్ కంపెనీ అనుసరించిన తప్పుడు పద్ధతులపై వస్తున్న మీడియా కథనాలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. పిల్లలు, వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లను అక్రమంగా కొనుగోలు చేసి, తల్లిదండ్రులను బైజూస్ బెదిరిస్తోందని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'తమ కోర్సులను కొనుగోలు చేయకపోతే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని బెదిరిస్తోందని' ఎన్‌సిపిసిఆర్ చీఫ్ ఓ వార్తా సంస్థకు వెల్లడించడమేగాక ఆ కంపెనీపై చర్యలను ప్రారంభిస్తామని చెప్పారు. ఈ విషయమై శుక్రవారం (డిసెంబర్ 23) నాడు తమ ముందు హాజరు కావాలని బైజూస్ సిఇఒ రవీంద్రన్‌కు నోటీసులు జారీ చేశారు. ఒత్తిడి చేసి కోర్సులను కొనుగోలు చేయించడం, నిబంధనలకు విరుద్ధంగా ఫోన్ నెంబర్లను సంపాదించడం లాంటి అతిక్రమణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. బైజూస్ సంస్థ రుణ ప్రాతిపదికన సైతం తల్లిదండ్రులతో ఒప్పందాలు చేసుకుంటోందని, ఎవరైనా తిరిగి తమ మొత్తాన్ని ఇవ్వాలని, ఈ ఒప్పందం నుంచి వెనక్కు వెళ్లిపోతామని కోరినా అంగీకరించకుండా వేధింపులకు గురిచేస్తోందని తెలిపారు. తాము దోపిడీకి గురయ్యామని, మోసపోయామని పలువురు తల్లిదండ్రులు కమిషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇటువంటి కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం విస్తుగొలుపుతోంది.

ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విప్లవం తెస్తామని, వాటి ఫలితాలను రాష్ట్రంలోని పేద కుటుంబాలు వచ్చే పదేళ్లలో అనుభవిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, బోధిస్తున్న టీచర్లకు మొత్తంగా 5,18,740 ట్యాబుల పంపిణీకి బుధవారం ఆయన శ్రీకారం చుట్టారు. బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్‌తో అందించనున్న ఈ ట్యాబుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,466 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. పిల్లలకు మరింత సులువుగా పాఠాలు అర్థమయ్యేందుకు వీలుగా ట్యాబులు అందిస్తున్నామని చెప్పారు. అసలు బైజూస్ కంటెంట్ వల్ల అటువంటి మహా ప్రయోజనం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం కానీ, లేక సిబిఎస్ఇ లేదా ఇంకేదైనా శాస్త్రీయ అధ్యయనం చేసే సంస్థగానీ నిర్ధారించిన దాఖలాల్లేవు. కంటెంట్ విషయంలో ఎవరితోనైనా సంప్రదించివుంటే ఆ విషయాన్నైనా బయటపెట్టాలి కానీ సర్కారు అదీ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఏకపక్షంగా బైజూస్ కంపెనీని ఎంపిక చేసుకొని, వందల కోట్ల రూపాయలు దానికి కుమ్మరించింది. ఈ నేపథ్యంలోనే దివాళా తీసిన సంస్థకు సిఎం మార్కెటింగ్ మేనేజర్‌లాగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ విద్యపై బైజూస్ పెత్తనాన్ని అంగీకరించడం ప్రమాదకరం.

59	505	ప్రైవేట్	మెట్ట	0.0849858	కడపన రాంబాబు 505-B
60	505	ప్రైవేట్	మెట్ట	0.1375961	కడపన రమణారెడ్డి 505-B
61	505	ప్రైవేట్	మెట్ట	0.1375961	అట్లా హరిబాబు 505-B
62	505	ప్రైవేట్	మెట్ట	0.0687981	అట్లా కుమారి 505-B
63	505	ప్రైవేట్	మెట్ట	0.0485633	కడపన రాంబాబు 505-B
64	510	ప్రైవేట్	మెట్ట	0.0202347	అక్కెం విజిత్ రెడ్డి 510-A
65	510	ప్రైవేట్	మెట్ట	0.0607042	అక్కెం వెంకటేశ్వర్లు 510-A
66	517	ప్రభుత్వం	పోరంబోకు	0.1254553	డొంక పోరంబోకు
67	529-1	ప్రైవేట్	మెట్ట	0.0060704	నాసిన కోటేశ్వరరావు 529-1B
68	58-3	ప్రైవేట్	మెట్ట	0.0161878	నాసిన కోటేశ్వరరావు 58-3B
గ్రామం: గురవయపాళెం					
69	4-1	ప్రభుత్వం	పోరంబోకు	0.0080939	కాలువ పోరంబోకు 4-2
గ్రామం : కనుపర్తి					
70	246-2	ప్రైవేట్	మెట్ట	0.3439903	యాతం వెంకటేశ్వర్లు 246-2A2
71	246-2	ప్రైవేట్	మెట్ట	0.0283286	కెనాల్ పోరంబోకు 246-B2
72	249-2	ప్రైవేట్	మెట్ట	0.14569	కోడూరు మల్లికార్జున రెడ్డి 249-A2
73	249-2	ప్రైవేట్	మెట్ట	0.0930797	కెనాల్ పోరంబోకు 249-B2
74	257-2	ప్రైవేట్	మెట్ట	0.1092675	పచ్చ కృష్ణవేణి 257-B
75	257-2	ప్రైవేట్	మెట్ట	0.0890328	రేణంగి శ్రీను 257-B
76	257-2	ప్రైవేట్	మెట్ట	0.0647511	షేక్ భాష మోహిద్దీన్ 257-B
77	258	ప్రైవేట్	మెట్ట	0.072845	భూమి టైటిల్ వివాదంలో ఉన్నది 258-B
78	259-1	ప్రైవేట్	మెట్ట	0.2023472	తాళ్ళూరు రవీంద్ర 259-1C1
79	259-3	ప్రైవేట్	మెట్ట	0.0364225	ముల్లి చంద్రశేఖర్ రెడ్డి 259-3A
80	259-4	ప్రైవేట్	మెట్ట	0.072845	కేతు శివ శంకరమ్మ
81	259-5	ప్రైవేట్	మెట్ట	0.1254553	ముల్లి చంద్రశేఖర్ రెడ్డి 259-5D
82	259-6	ప్రైవేట్	మెట్ట	0.0566572	కేతు శివ శంకరమ్మ 259-6C2
83	259-7	ప్రైవేట్	మెట్ట	0.2792392	కేతు శివ శంకరమ్మ 259-7A
84	264-1	ప్రైవేట్	మెట్ట	0.1375961	అత్తులూరు వేణు 264-1A
85	264-1	ప్రైవేట్	మెట్ట	0.0080939	కుంకు రమాదేవి, జయ రామయ్య 264-1A
86	264-2	ప్రైవేట్	మెట్ట	0.1173614	అత్తులూరు వేణు 264-2A
87	264-2	ప్రైవేట్	మెట్ట	0.0768919	కుంకు రమాదేవి, జయ రామయ్య 264-2A
88	264-3	ప్రైవేట్	మెట్ట	0.1254553	వల్లూరు రమణారెడ్డి 264-3A
89	264-4	ప్రైవేట్	మెట్ట	0.1092675	షేక్ భాష మోహిద్దీన్ 264-4A
90	264-5	ప్రైవేట్	మెట్ట	0.1942533	వల్లూరు రాధా 264-5A
91	264-6	ప్రైవేట్	మెట్ట	0.2306758	షేక్ భాష మోహిద్దీన్ 264-6A
92	301-2	ప్రైవేట్	మెట్ట	0.1052206	రేణంగి రత్నయ్య 301-2B
93	301-2	ప్రైవేట్	మెట్ట	0.0849858	రేణంగి పెంచాల ప్రసాద్ 301-2B
94	301-2	ప్రైవేట్	మెట్ట	0.072845	రేణంగి లక్ష్మమ్మ 301-B
95	302	ప్రైవేట్	మెట్ట	0.2630514	కుంకు రత్నమ్మ 302-B
96	302	ప్రైవేట్	మెట్ట	0.0526103	వర్ధినేని వెంకట నరసయ్య 302-B
97	302	ప్రైవేట్	మెట్ట	0.6879806	వర్ధినేని పవన్ కుమార్ 302-B
98	302	ప్రైవేట్	మెట్ట	0.0283286	కప్పల రమణయ్య 302-B
99	302	ప్రైవేట్	మెట్ట	0.0687981	కప్పల రమణయ్య 302-D
100	308-2	ప్రైవేట్	మెట్ట	0.7041684	అట్లా కోటేశ్వరరెడ్డి 308-B
101	308-2	ప్రైవేట్	మెట్ట	0.1537839	వర్ధినేని మస్తానయ్య 308-B
102	309-2	ప్రైవేట్	మెట్ట	0.1416431	వర్ధినేని చిన్న కొండయ్య 309-2A
103	312-1	ప్రైవేట్	మెట్ట	0.1173614	కప్పల రమణయ్య 312-A
104	314-2	ప్రైవేట్	మెట్ట	0.1699717	పాశం సుబ్బరావు 314-B
గ్రామం : మొగల్లూరు					
105	107-1	ప్రైవేట్	మెట్ట	0.0445164	అల్వారీశెట్టి వెంకటరాయులు తండ్రి రంగయ్య 107-1A
106	107-1	ప్రైవేట్	మెట్ట	0.0485633	అల్వారీశెట్టి పెంచలయ్య తండ్రి రంగయ్య 107-1B
107	107-1	ప్రైవేట్	మెట్ట	0.0242817	గజ్జల ఓబులమ్మ భర్త గజ్జలరెడ్డి 107-1B
108	107-2	ప్రైవేట్	మెట్ట	0.1011736	గజ్జల సునంధ భర్త సుధాకర్ 107-2B
109	107-2	ప్రైవేట్	మెట్ట	0.2063942	గజ్జల ఓబులమ్మ భర్త గజ్జలరెడ్డి 107-2B
110	107-3	ప్రైవేట్	మెట్ట	0.1618778	మల్లిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తండ్రి వెంకటేశ్వర్లు 107-3B
111	107-3	ప్రైవేట్	మెట్ట	0.1618778	భూమి టైటిల్ కొరకు కోర్టు వివాదంలో ఉన్నది 107-3B
112	107-4	ప్రైవేట్	మెట్ట	0.29138	భూమి టైటిల్ కొరకు కోర్టు వివాదంలో ఉన్నది 107-4B
113	108-1	ప్రైవేట్	మెట్ట	0.0323756	చావన కొండయ్య తండ్రి లక్ష్మయ్య 108-1A
114	109	ప్రైవేట్	మెట్ట	0.1942533	యతమ పెంచలరెడ్డి తండ్రి పెద రమణారెడ్డి 109-B
115	110-1	ప్రభుత్వం	అనాధీనం	0.655605	అసైన్మెంట్
116	110-2	ప్రభుత్వం	అనాధీనం	0.3237556	యతమ వెంకటేశ్వర్లు రెడ్డి తండ్రి పెద రమణారెడ్డి 110-2B
117	110-3	ప్రభుత్వం	అనాధీనం	0.29138	యతమ పెంచాల రెడ్డి తండ్రి పెద రమణారెడ్డి 110-3B
గ్రామం : పార్లపల్లి					
118	101-1	ప్రైవేట్	మెట్ట	0.1416431	గుండిబోయిన కలమ్మ, సరితమ్మ 101-1B
119	101-2	ప్రైవేట్	మెట్ట	0.0161878	నీలి నరసమ్మ 101-2A
120	101-2	ప్రైవేట్	మెట్ట	0.43707	నీలి నరసమ్మ 101-2C
121	101-3	ప్రైవేట్	మెట్ట	0.0647511	గూడూరు తేజ సాయి రామ్ 101-3B
122	102-1	ప్రైవేట్	మెట్ట	0.0526103	కొట్టే రమేశ్ 102-1A
123	102-2	ప్రైవేట్	మెట్ట	0.0283286	కొట్టే రమేశ్ 102-2A
124	102-2	ప్రైవేట్	మెట్ట	0.2873331	గూడూరు రంగయ్య 102-2A
125	102-3	ప్రైవేట్	మెట్ట	0.2873331	గూడూరు సీతారామయ్య 102-3B
126	102-5	ప్రైవేట్	మెట్ట	0.3763658	కొట్టే శ్రీనివాసులు 102-5B
127	107	ప్రభుత్వం	పోరంబోకు	0.0971267	వాగు పోరంబోకు 107-2
128	108	ప్రభుత్వం	పోరంబోకు	0.3966006	వాగు పోరంబోకు 108-2
129	109-1	ప్రైవేట్	మెట్ట	0.0485633	అవారి పెంచలయ్య 109-1B
130	109-1	ప్రైవేట్	మెట్ట	0.222582	అవారి చిన్న పెంచలయ్య, పెద్ద పెంచలయ్య 109-1B
131	109-2	ప్రైవేట్	మెట్ట	0.1011736	అవారిచిన్న పెంచలయ్య 109-2B
132	109-2	ప్రైవేట్	మెట్ట	0.1861594	అవారి పెంచలయ్య 109-2B
133	109-2	ప్రైవేట్	మెట్ట	0.6515581	అవారి చిన్న పెంచలయ్య, పెద్ద పెంచలయ్య109-2B
134	111-1	ప్రైవేట్	మెట్ట	0.0404694	బుధవారపు పెంచలయ్య 111-1A
135	111-2	ప్రైవేట్	మెట్ట	0.1295022	బుధవారపు పెంచలయ్య 111-2A
136	111-3	ప్రైవేట్	మెట్ట	0.3358964	వెన్నపూస రామిరెడ్డి 111-3B
137	111-4	ప్రైవేట్	మెట్ట	0.3925536	బడుగు వెంకయ్య 111-4B
138	112-2	ప్రైవేట్	మెట్ట	0.0566572	లక్ష్మణ రెడ్డి 112-2B
139	115	ప్రైవేట్	మెట్ట	0.3601781	అక్కెం వెంకట నరప్పారెడ్డి 115-B
140	116-1	ప్రైవేట్	మెట్ట	0.1740186	అక్కెం వెంకటేశ్వర్లు రెడ్డి 116-1B
141	116-2	ప్రైవేట్	మెట్ట	0.3399433	అక్కెం వెంకటేశ్వర్లు రెడ్డి 116-2B
142	20	ప్రైవేట్	మెట్ట	0.2994739	నలగండ్ల సుబ్రమణ్యం 20-B
143	21-1	ప్రైవేట్	మెట్ట	0.0121408	సయ్యద్ కాలేష 21-1A
144	21-5	ప్రైవేట్	మెట్ట	0.3844597	నీలి లక్ష్మి నారాయణ 21-5B
145	21-5	ప్రైవేట్	మెట్ట	0.5544314	బుజ్జి వెంకటేశ్వర్లు 21-5B
146	21-5	ప్రైవేట్	మెట్ట	0.1254553	దాసరి సతీష్ చంద్ర, రావుల విజిత, రావుల నిర్మల 21-5B
147	22-2	ప్రైవేట్	మెట్ట	0.0323756	దాసరి సతీష్ చంద్ర 22-2B
148	22-2	ప్రైవేట్	మెట్ట	0.6232295	మద్దులూరి లావణ్య 22-2B
149	23-1	ప్రైవేట్	మెట్ట	0.2428167	మద్దులూరి లావణ్య, రమాదేవి 23-1B
150	23-1	ప్రైవేట్	మెట్ట	0.1193849	కాకలూరు కృష్ణయ్య 23-1B
151	45	ప్రభుత్వం	పోరంబోకు	2.2177256	వాగు పోరంబోకు
152	56	ప్రభుత్వం	పోరంబోకు	0.4208822	వాగు పోరంబోకు 56-2
153	83	ప్రభుత్వం	పోరంబోకు	0.0040469	వాగు పోరంబోకు 83-2
154	84-1	ప్రైవేట్	మెట్ట	0.0404694	బోగనాధం గోపాల్ 84-1B
155	84-2	ప్రైవేట్	మెట్ట	0.0101174	బోగనాధం గోపాల్ 84-2B
156	84-3	ప్రైవేట్	మెట్ట	0.0020235	బోగనాధం గోపాల్ 84-3B
157	87	ప్రభుత్వం	పోరంబోకు	1.7280453	వాగు పోరంబోకు 87-2
158	95	ప్రభుత్వం	పోరంబోకు	0.7932011	వాగు పోరంబోకు 95-2
159	99-4	ప్రైవేట్	మెట్ట	0.0080939	కట్టే రమేశ్ 99-4B
160	99-5	ప్రైవేట్	మెట్ట	0.0647511	కట్టే రమేశ్ 99-5A
గ్రామం : పొదలకూరు					
161	277	ప్రైవేట్	మెట్ట	0.0364225	మదమంచి లికిత్ తండ్రి వెంకట ప్రసాద్ 277-B
162	291	ప్రైవేట్	మెట్ట	0.2549575	పుండ్ల వెంకు రెడ్డి 291-2B
163	295	ప్రైవేట్	మెట్ట	0.6394172	పుండ్ల వెంకు రెడ్డి 295-B
164	296	ప్రైవేట్	మెట్ట	0.1699717	పుండ్ల వెంకు రెడ్డి 296-B
165	296	ప్రైవేట్	మెట్ట	0.4087414	కాండే పెంచలయ్య తండ్రి కృష్ణయ్య 296-B
166	297-1	ప్రైవేట్	మెట్ట	0.29138	కాండే వెంకటేశ్వర్లు 297-1B

తరువాయి 7లో

167	297-2	ప్రైవేట్	మెట్ట	0.1295022	1. యం.గోపాలయ్య 2. యం.వెంకటేశ్వర్లు 297-2B
168	297-3	ప్రైవేట్	మెట్ట	0.2590045	కాండే దయాకర్ 297-3B
169	297-4	ప్రైవేట్	మెట్ట	0.0080939	ఓజిలి శ్రీనివాసులు తండ్రి వెంకు రెడ్డి 297-4A
170	307-1B	ప్రైవేట్	మెట్ట	0.1375961	1.ఓజిలి కాంతమ్మ భర్త వెంకు రెడ్డి 2. ఓజిలి శ్రీనివాసులు రెడ్డి తండ్రి వెంకు రెడ్డి 307-1B2
171	307-1C1	ప్రైవేట్	మెట్ట	0.4046945	కాండే పెంచలయ్య తండ్రి కృష్ణయ్య 307-1C1/1B
172	315-1A	ప్రైవేట్	మెట్ట	0.1497369	బోగోలు సాయి జవహర్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి 315-1A2
173	315-1A	ప్రైవేట్	మెట్ట	0.0121408	కైతేపల్లి జయరామయ్య తండ్రి ముత్యాలయ్య 315-1A2
174	315-1C	ప్రైవేట్	మెట్ట	0.5787131	కంచర్ల నావి వినోద్ 315-1C1
175	315-2A	ప్రైవేట్	మెట్ట	0.5058681	కంచర్ల నావి వినోద్ 315-2A1
176	315-2B1	ప్రైవేట్	మెట్ట	0.2266289	కాండే పెంచలయ్య తండ్రి అంకయ్య 315-2B1B
177	315-2B1	ప్రైవేట్	మెట్ట	0.3480372	కాండే పెంచలయ్య తండ్రి అంకయ్య 315-2B1B
178	317-2	ప్రైవేట్	మెట్ట	0.1699717	తరుగు రామయ్య తండ్రి సుబ్రమణ్యం 317-2A
179	318	ప్రైవేట్	మెట్ట	0.3763658	బోగోలు భాస్కర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి 318-B
180	319-2	ప్రైవేట్	మెట్ట	0.4937272	అల్లూరు రమణయ్య తండ్రి వెంకట సుబ్బయ్య 319-2B
181	321	ప్రైవేట్	మెట్ట	0.1902064	కైతేపల్లి పెంచలయ్య తండ్రి రామయ్య 321-B
182	321	ప్రైవేట్	మెట్ట	0.6151356	వల్లి అన్నమ్మ 321-B
183	321	ప్రైవేట్	మెట్ట	0.0283286	కైతేపల్లి శ్రీనివాసులు తండ్రి రామయ్య 321-B
184	321	ప్రైవేట్	మెట్ట	0.0242817	అల్లూరు రమణయ్య తండ్రి వెంకట సుబ్బయ్య 321-B
185	324	ప్రైవేట్	మెట్ట	0.0161878	లేఔట్ 324-2B
186	514/C	ప్రైవేట్	మెట్ట	0.2023472	లేఔట్ 514-C
187	515	ప్రైవేట్	మెట్ట	0.4653986	లేఔట్ 515-B
188	516	ప్రైవేట్	మెట్ట	0.0687981	లేఔట్
189	517	ప్రైవేట్	మెట్ట	0.0768919	లేఔట్ 517-1A
190	518	ప్రైవేట్	మెట్ట	0.0930797	లేఔట్ 518-A
191	527/C	ప్రైవేట్	మెట్ట	0.2509106	నెట్టెం భాస్కర్ 527/C-2B
192	527/C	ప్రైవేట్	మెట్ట	0.1133144	లేఔట్ 527/C-1A
193	535	ప్రైవేట్	మెట్ట	0.0283286	లేఔట్ 535-A
194	536	ప్రైవేట్	మెట్ట	0.2266289	కుంకు గోపి కృష్ణ తండ్రి సుందరం నాయుడు 536-1B
195	536	ప్రైవేట్	మెట్ట	0.2751922	కుంకు గోపి కృష్ణ తండ్రి సుందరం నాయుడు 536-2B
196	537	ప్రైవేట్	మెట్ట	0.3399433	కుంకు నారాయణమ్మ భర్త సుందరం నాయుడు 537-A
197	547	ప్రైవేట్	మెట్ట	0.5949008	చీమకుర్తి రాజగోపాల్ తండ్రి శ్రీరాములు 547-2B
198	566	ప్రైవేట్	మెట్ట	0.2711453	చీమకుర్తి రాజగోపాల్ తండ్రి శ్రీరాములు 566-A1
199	567	ప్రైవేట్	మెట్ట	0.2630514	చీమకుర్తి రాజగోపాల్ తండ్రి శ్రీరాములు 567-B
200	574	ప్రైవేట్	మెట్ట	0.4046945	చీమకుర్తి రాజగోపాల్ తండ్రి శ్రీరాములు 574-1B
201	577-1	ప్రైవేట్	మెట్ట	0.1011736	డొంక 577-1B
202	579	ప్రైవేట్	మెట్ట	0.0930797	నమ పద్మజ భర్త ముని శేఖర్ రెడ్డి 579-B
203	593-1	ప్రైవేట్	మెట్ట	0.6151356	బెల్లంకొండ వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బరామయ్య 593-1B
204	593-1	ప్రైవేట్	మెట్ట	0.072845	బెల్లంకొండ వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బరామయ్య 593-1C
205	593-3	ప్రైవేట్	మెట్ట	0.2509106	బెల్లంకొండ వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బరామయ్య 593-3A
206	595	ప్రైవేట్	మెట్ట	0.9024686	బొలినేని శ్రీనివాసులు తండ్రి పెద్ద రమణయ్య 595-B
207	595	ప్రైవేట్	మెట్ట	0.1214083	బొలినేని వెంకటేశ్వర్లు తండ్రి కృష్ణయ్య 595-B
208	595	ప్రైవేట్	మెట్ట	0.0404694	బొలినేని ఆదయ్య తండ్రి కృష్ణయ్య 595-B
209	709-1	ప్రైవేట్	మెట్ట	0.513962	గంగవరపు రమణయ్య తండ్రి వీర స్వామి 709-1B
210	754	ప్రైవేట్	మెట్ట	0.2630514	విశ్వం గోల్డ్ ఫీల్డ్స్ 754-B
211	755	ప్రైవేట్	మెట్ట	0.4815864	విశ్వం గోల్డ్ ఫీల్డ్స్ 755-B
212	757	ప్రైవేట్	మెట్ట	0.3601781	విశ్వం గోల్డ్ ఫీల్డ్స్ 757-B
గ్రామం: ఆర్.వై.పాలెం					
213	100-11	ప్రైవేట్	మాగాణి	0.0121408	బుసపల్లి గోపాల్ రెడ్డి తండ్రి ఎర్ర రెడ్డి 100-11B
214	100-12	ప్రైవేట్	మాగాణి	0.0080939	అట్లా గోపాల్ రెడ్డి తండ్రి వెంకటయ్య 100-12B
215	100-13	ప్రైవేట్	మాగాణి	0.0607042	దేవరపాటి లక్ష్మయ్య తండ్రి వెంకటయ్య 100-13B
216	100-14	ప్రైవేట్	మాగాణి	0.0242817	బుసపల్లి గోపాల్ రెడ్డి తండ్రి ఎర్ర రెడ్డి 100-14B
217	100-17	ప్రైవేట్	మాగాణి	0.0242817	ఆధి రాంబాబు తండ్రి చిన్నుబ్బయ్య 100-17B
218	100-23	ప్రైవేట్	మాగాణి	0.0020235	ఆధి రాంబాబు తండ్రి చిన్నుబ్బయ్య 100-23-B
219	100-24	ప్రైవేట్	మాగాణి	0.0161878	గజ్జల వెంకట రమణమ్మ 100-24
220	100-25	ప్రైవేట్	మాగాణి	0.0121408	ఆధి రాంబాబు
221	100-25	ప్రైవేట్	మాగాణి	0.0202347	గజ్జల వెంకట రమణమ్మ
222	100-26	ప్రైవేట్	మాగాణి	0.0485633	గజ్జల వెంకట రమణమ్మ 100-26-B
223	101-24	ప్రైవేట్	మాగాణి	0.0080939	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బ రామయ్య 101-24-B
224	101-25	ప్రైవేట్	మాగాణి	0.0080939	గోపిదేశీ పెంచలయ్య తండ్రి సుబ్బ రామయ్య 101-25-B
225	101-26	ప్రైవేట్	మాగాణి	0.0020235	గోపిదేశీ రోశయ్య తండ్రి సుబ్బ రామయ్య 101-26-A
226	101-26	ప్రైవేట్	మాగాణి	0.0020235	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బ రామయ్య 101-26-B
227	101-27	ప్రైవేట్	మాగాణి	0.0040469	గజ్జల వెంకట రమణారెడ్డి తండ్రి వెంకు రెడ్డి
228	101-28	ప్రైవేట్	మాగాణి	0.0040469	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బ రామయ్య
229	101-29	ప్రైవేట్	మాగాణి	0.0202347	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బ రామయ్య 101-29-A
230	101-30	ప్రైవేట్	మాగాణి	0.0080939	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బ రామయ్య 101-30-A
231	102-2	ప్రభుత్వం	పోరంబోకు	0.5503845	గ్రామ స్థల పోరంబోకు 102-2
232	120-1	ప్రైవేట్	మెట్ట	0.0121408	చిత్తంశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి పెంచలయ్య 120-1B
233	120-10	ప్రైవేట్	మెట్ట	0.1052206	అట్లా వెంకట నారాయణ రెడ్డి తండ్రి సుబ్బ రెడ్డి 120-10A
234	120-11	ప్రైవేట్	మెట్ట	0.0404694	అట్లా వెంకట నారాయణ రెడ్డి తండ్రి సుబ్బ రెడ్డి 120-11A
235	120-12	ప్రైవేట్	మెట్ట	0.0080939	టైటిల్ వివాదం 120-12A
236	120-16	ప్రైవేట్	మెట్ట	0.0040469	అట్లా వెంకట నారాయణ రెడ్డి తండ్రి సుబ్బ రెడ్డి 120-16A
237	120-2	ప్రైవేట్	మెట్ట	0.1618778	మందపల్లి ప్రవీణ్, మందపల్లి బుజ్జమ్మ మందపల్లి నరసయ్య 120-2B
238	120-3	ప్రైవేట్	మెట్ట	0.0768919	చిత్తెంశెట్టి పెంచలయ్య 120-3B
239	120-9	ప్రైవేట్	మెట్ట	0.1902064	టైటిల్ వివాదం 120-9B
240	125-1	ప్రైవేట్	మెట్ట	0.0849858	అనాధీనం
241	125-2	ప్రైవేట్	మెట్ట	0.1780656	అల్లం చిన్న పెంచలయ్య తండ్రి పెంచలయ్య 125-2B
242	125-2	ప్రైవేట్	మెట్ట	0.2023472	అల్లం దాసయ్య తండ్రి పెంచలయ్య 125-2B
243	125-2	ప్రైవేట్	మెట్ట	0.4249292	అల్లం సుబ్రహ్మణ్యం తండ్రి పెంచలయ్య 125-2B
244	125-3	ప్రైవేట్	మెట్ట	0.2347228	మంద మస్తానయ్య తండ్రి చెంచయ్య 125-3A
245	126-1	ప్రైవేట్	మెట్ట	0.0080939	గంజి చిన మస్తానయ్య తండ్రి రమణయ్య 126-1B
246	126-12	ప్రైవేట్	మెట్ట	0.0809389	దేవరపాటి మారుతి తండ్రి పెంచలయ్య 126-12B
247	126-2	ప్రైవేట్	మెట్ట	0.0080939	గంజి రఘురామయ్య తండ్రి రామయ్య 126-2B
248	126-3	ప్రైవేట్	మెట్ట	0.0202347	గంజి రఘురామయ్య తండ్రి రామయ్య 126-3B
249	126-5	ప్రైవేట్	మెట్ట	0.0283286	గంజి రఘురామయ్య తండ్రి రామయ్య 126-5B
250	126-6	ప్రైవేట్	మెట్ట	0.0323756	గంజి సుధాకర్ తండ్రి రమణయ్య 126-6B
251	126-8	ప్రైవేట్	మెట్ట	0.0404694	దేవరపాటి హనుమంతు తండ్రి పెంచలయ్య 126-8B
252	126-9	ప్రైవేట్	మెట్ట	0.0404694	దేవరపాటి శంకరయ్య తండ్రి పెంచలయ్య 126-9B
253	142-2	ప్రైవేట్	మెట్ట	0.3318495	బండి నిర్మల భర్త కొండయ్య 142-2B
254	142-3	ప్రైవేట్	మెట్ట	0.011736	బండి నిర్మల భర్త కొండయ్య 142-3B
255	142-4	ప్రైవేట్	మెట్ట	0.1537839	బండి నిర్మల భర్త కొండయ్య 142-4A2
256	142-4	ప్రైవేట్	మెట్ట	0.000019	కెనాల్ 142-4B2
257	142-5	ప్రైవేట్	మెట్ట	0.0202347	చిలకల రమణయ్య తండ్రి సుబ్బయ్య 142-5C2
258	142-5	ప్రైవేట్	మెట్ట	0.0526103	చిలకల చిన్న అబ్బయ్య తండ్రి సుబ్బయ్య 142-5C2
259	143-1	ప్రైవేట్	మెట్ట	0.0566572	చిలకల రమణయ్య తండ్రి సుబ్బయ్య 143-1B
260	143-1	ప్రైవేట్	మెట్ట	0.1335492	చిలకల చిన్న అబ్బయ్య తండ్రి సుబ్బయ్య 143-1B
261	143-1	ప్రైవేట్	మెట్ట	0.0080939	చిలకల నారాయణ తండ్రి సుబ్బయ్య 143-1B
262	143-2	ప్రైవేట్	మెట్ట	0.0930797	దేవరపాటి రమణయ్య తండ్రి రమణయ్య 143-2B
263	143-2	ప్రైవేట్	మెట్ట	0.4208822	పోసురు రవీంద్ర తండ్రి మస్తానయ్య 143-2B
264	144-1	ప్రైవేట్	మెట్ట	0.2549575	1.పోసురు రాజేశ్వరి భర్త రవీంద్ర 2.దాసరి మాధవి భర్త మహేశ్ 144-1B
265	144-2	ప్రైవేట్	మెట్ట	0.2347228	1.పోసురు రాజేశ్వరి భర్త రవీంద్ర 2.దాసరి మాధవి భర్త మహేశ్ 144-2B
266	144-3	ప్రైవేట్	మెట్ట	0.0485633	1.పోసురు రాజేశ్వరి భర్త రవీంద్ర 2. దాసరి మాధవి భర్త మహేశ్144-3B
267	145-1	ప్రైవేట్	మెట్ట	0.4532578	షేక్ మస్తాన్ సాహెబ్ తండ్రి సయ్యద్ సాహెబ్ 145-1B
268	145-3	ప్రైవేట్	మెట్ట	0.2023472	బుసపల్లి శంకరమ్మ భర్త రఘురామి రెడ్డి 145-3
269	146-1	ప్రైవేట్	మెట్ట	0.0809389	బుసపల్లి శంకరమ్మ భర్త రఘురామి రెడ్డి 146-1
270	146-2	ప్రైవేట్	మెట్ట	0.1214083	బుసపల్లి శంకరమ్మ భర్త రఘురామి రెడ్డి 146-2
271	146-3	ప్రైవేట్	మెట్ట	0.4653986	బుసపల్లి వెంకట రమణారెడ్డి తండ్రి లక్ష్మి నరసరెడ్డి 146-3
272	146-4	ప్రైవేట్	మెట్ట	0.4492108	గజ్జల రవి కుమార్ రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి 146-4
273	147-2	ప్రైవేట్	మెట్ట	0.0647511	బుసపల్లి వెంకట రమణారెడ్డి తండ్రి లక్ష్మి నరస రెడ్డి 147-2B
274	147-3	ప్రైవేట్	మెట్ట	0.0323756	బుసపల్లి వెంకట రమణారెడ్డి తండ్రి లక్ష్మి నరసరెడ్డి 147-3B
275	147-5	ప్రైవేట్	మెట్ట	0.0040469	టైటిల్ లేదు 147-5B
276	153	ప్రభుత్వం	పోరంబోకు	0.2509106	బండి బాట పోరంబోకు 153-2
277	154-3	ప్రైవేట్	మెట్ట	0.4330231	కోడూరు రమణారెడ్డి తండ్రి నాగి రెడ్డి 154-3B
278	154-4	ప్రైవేట్	మెట్ట	0.0526103	పసుపర్తి వెంకట సుబ్రహ్మణ్యం తండ్రి సుబ్బారావు 154-4B
279	53-3	ప్రైవేట్	మెట్ట	0.1659247	బుసపల్లి కృష్ణ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి 53-3B
280	53-3	ప్రైవేట్	మెట్ట	0.7810603	వెన్నపూస వెంకట రమణారెడ్డి, వెన్నపూస అశ్విన్ కుమార్ రెడ్డి 53-3C
281	54	ప్రభుత్వం	పోరంబోకు	0.1335492	వాగు పోరంబోకు 54-1
282	56-1	ప్రైవేట్	మెట్ట	0.364225	వెన్నపూస వెంకట రమణారెడ్డి, వెన్నపూస అశ్విన్ కుమార్ రెడ్డి తండ్రి వెంకట రమణారెడ్డి 56-1B
283	56-2	ప్రైవేట్	మెట్ట	0.566572	చిత్తంశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి పెంచలయ్య 56-2B
284	56-3B	ప్రైవేట్	మెట్ట	0.0121408	సంగన రాజశేఖర్ తండ్రి శ్రీనివాసులు 56-3B2
285	58-2	ప్రైవేట్	మెట్ట	0.2630514	చాగం పెంచాలమ్మ భర్త పాపిరెడ్డి 58-2B
286	59-2	ప్రభుత్వం	పోరంబోకు	0.0849858	వాగు పోరంబోకు
287	92	ప్రభుత్వం	పోరంబోకు	0.72845	ట్యాంక్ పోరంబోకు 92-2
288	98-1	ప్రైవేట్	మాగాణి	0.0121408	గజ్జల వెంకట రమణారెడ్డి తండ్రి వెంకురెడ్డి
289	98-10	ప్రైవేట్	మాగాణి	0.0040469	గజ్జల వెంకట రమణారెడ్డి తండ్రి వెంకు రెడ్డి 98-10A
290	98-11	ప్రైవేట్	మాగాణి	0.0161878	గజ్జల వెంకట రమణారెడ్డి తండ్రి వెంకు రెడ్డి 98-11A
291	98-12	ప్రైవేట్	మాగాణి	0.0040469	గజ్జల వెంకట రమణారెడ్డి తండ్రి వెంకు రెడ్డి 98-12A
292	98-13	ప్రైవేట్	మాగాణి	0.0080939	అల్లం చిన్న పెంచలయ్య తండ్రి పెంచలయ్య 98-13A
293	98-14	ప్రైవేట్	మాగాణి	0.0364225	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
294	98-15	ప్రైవేట్	మాగాణి	0.0040469	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
295	98-15	ప్రైవేట్	మాగాణి	0.0080939	గజ్జల వెంకటరమణారెడ్డి తండ్రి వెంకురెడ్డి
296	98-15	ప్రైవేట్	మాగాణి	0.0080939	చిత్తంశెట్టి పెంచల నరసయ్య తండ్రి చిన్న సుబ్బయ్య
297	98-16	ప్రైవేట్	మాగాణి	0.0080939	గోపిదేశీ పెంచలయ్య తండ్రి రామయ్య
298	98-2	ప్రైవేట్	మాగాణి	0.0080939	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
299	98-3	ప్రైవేట్	మాగాణి	0.0060704	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
300	98-4	ప్రైవేట్	మాగాణి	0.0121408	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
301	98-4	ప్రైవేట్	మాగాణి	0.0161878	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
302	98-6	ప్రైవేట్	మాగాణి	0.0121408	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
303	98-7	ప్రైవేట్	మాగాణి	0.0526103	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
304	98-8	ప్రైవేట్	మాగాణి	0.0060704	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య 98-8A
305	98-9	ప్రైవేట్	మాగాణి	0.0121408	గజ్జల వెంకట రమణారెడ్డి తండ్రి వెంకురెడ్డి
306	99-1	ప్రైవేట్	మాగాణి	0.0202347	బుసపల్లి సుందర రామిరెడ్డి తండ్రి రాఘవ రెడ్డి 99-1A
307	99-1	ప్రైవేట్	మాగాణి	0.0121408	బుసపల్లి చిన్నప్పరెడ్డి తండ్రి లక్ష్మి నరస రెడ్డి 99-1A
308	99-11	ప్రైవేట్	మాగాణి	0.0040469	గోపిదేశీ పెంచలయ్య తండ్రి సుబ్బరామయ్య 99-11A
309	99-2	ప్రైవేట్	మాగాణి	0.0485633	దేవరపాటి లక్ష్మయ్య తండ్రి వెంకటయ్య
310	99-3	ప్రైవేట్	మాగాణి	0.0040469	అట్లా రామ సుబ్బారెడ్డి తండ్రి ఎర్రారెడ్డి
311	99-4	ప్రైవేట్	మాగాణి	0.0404694	గోపిదేశీ రోశయ్య తండ్రి సుబ్బరామయ్య 99-4A
312	99-4	ప్రైవేట్	మాగాణి	0.0161878	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య
313	99-4	ప్రైవేట్	మాగాణి	0.072845	గోపిదేశీ పెంచలయ్య తండ్రి సుబ్బరామయ్య 99-4A
314	99-5	ప్రైవేట్	మాగాణి	0.0687981	దేవరపాటి శీనయ్య
315	99-6	ప్రైవేట్	మాగాణి	0.0242817	తిరుపాలయ్య
316	99-7	ప్రైవేట్	మాగాణి	0.0040469	దేవరపాటి శీనయ్య తండ్రి తిరుపాలయ్య 99-7A
317	99-8	ప్రైవేట్	మాగాణి	0.0202347	గోపిదేశీ రాగయ్య తండ్రి సుబ్బరామయ్య 99-8A
తాలూకా : వెంకటాచలం					గ్రామం : కురిచెర్లపాడు
1	204-7	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.0404694	గొర్రె జనార్ధన్ తండ్రి వెంకయ్య 204-7/9
2	204-8	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.1618778	కట్టాబత్తిన రవి తండ్రి వెంకట కృష్ణయ్య 204-8/10
3	205-1	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.1578308	ఆకుల రమణయ్య తండ్రి వెంకట సుబ్బయ్య, రోడ్డు 205-1/9
4	205-2	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.2994739	ఆకుల రమణయ్య తండ్రి వెంకట సుబ్బయ్య, రోడ్డు 205-2/10
5	208-1	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.0040469	వడ్లపూడి శ్రీరామయ్య తండ్రి మస్తానయ్య 208-1/13
6	208-12	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.0283286	దారి పోరంబోకు 208-12/23
7	208-2	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.0971267	రోడ్డు, ముద్దుమూడి కెనాల్ 208-2/14
8	208-3	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.2023472	రోడ్డు, ముద్దుమూడి కెనాల్, బాష జయరామయ్య తండ్రి గురవయ్య, వడ్లపూడి వెంకటయ్య తండ్రి మస్తానయ్య 208-3/15
9	208-4	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.2104411	రోడ్డు, ముద్దుమూడి కెనాల్, బాష జయరామయ్య తండ్రి గురవయ్య,208-4/16
10	208-5	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.2144881	రోడ్డు, ముద్దుమూడి కెనాల్, బాష జయరామయ్య తండ్రి గురవయ్య, కారెంపూడి వెంకటరమణయ్య తండ్రి శ్రీనివాసులు 208-5/17
11	208-6	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.0445164	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసులు 208-6/18
12	208-8	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.1942533	రోడ్డు, ముద్దుమూడి కెనాల్, కారెంపూడి వెంకటరమణయ్య తండ్రి శ్రీనివాసులు 208-8/19
13	208-9	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.1821125	రోడ్డు, ముద్దుమూడి కెనాల్, మద వెంకటేశ్వర్లు తండ్రి సుబ్రమణ్యం 208-9/21
14	209	ప్రభుత్వం	అసైన్డ్ (మెట్ట)	0.1740186	చెరుకుమూడి రోడ్డు 209
15	23	ప్రభుత్వం	పోరంబోకు	0.6839336	వడ్లపూడి చిన సుబ్బయ్య తండ్రి రంగయ్య, దండ శేషయ్య తండ్రి కృష్ణయ్య 23/2
16	26-6	ప్రైవేట్	మెట్ట	0.1740186	సంది వీరయ్య తండ్రి చెంచయ్య, నెలకుదురు లక్ష్మి నరసింహం తండ్రి పెంచల నరసయ్య 26-6A
17	27-2	ప్రభుత్వం	మెట్ట	0.1618778	దండ శేషయ్య తండ్రి కృష్ణయ్య 27-2C2
18	27-2	ప్రభుత్వం	మెట్ట	0.2630514	దండ శేషయ్య తండ్రి కృష్ణయ్య 27-2D1
19	27-3	ప్రైవేట్	మెట్ట	0.0242817	కట్టాబత్తిన వీర వెంకటరావు తండ్రి వెంకట రమణయ్య 27-3A1
20	27-4	ప్రైవేట్	మెట్ట	0.2063942	కట్టాబత్తిన వీర వెంకటరావు తండ్రి వెంకట రమణయ్య 27-4A1
21	27-5	ప్రైవేట్	మెట్ట	0.1659247	కట్టాబత్తిన వీర వెంకటరావు
					తండ్రి వెంకట రమణయ్య 27-5A
22	36	ప్రభుత్వం	పోరంబోకు	0.0849858	దారి 36/1
23	37-5B	ప్రైవేట్	మెట్ట	0.2670983	వడ్లపూడి పురుషోత్తమ్ తండ్రి మస్తానయ్య 37-5B
24	37-6B	ప్రైవేట్	మెట్ట	0.2792392	వడ్లపూడి పురుషోత్తమ్ తండ్రి మస్తానయ్య 37-6B
25	38-3	ప్రైవేట్	మెట్ట	0.1821125	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి వెంకట రమణయ్య 38-3
26	38-4	ప్రైవేట్	మెట్ట	0.2306758	వడ్లపూడి రమణయ్య తండ్రి మస్తానయ్య 38-4B
27	38-5	ప్రైవేట్	మెట్ట	0.1861594	వడ్లపూడి రమణయ్య తండ్రి మస్తానయ్య 38-5B
28	41-1	ప్రభుత్వం	పోరంబోకు	0.43707	వాగు 41-1B
29	42-1A	ప్రైవేట్	మెట్ట	0.0080939	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి వెంకటరత్నం 42-1A2
30	42-1B	ప్రైవేట్	మెట్ట	0.3651311	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి వెంకటరత్నం 42-1B2
31	42-2	ప్రైవేట్	మెట్ట	0.4127883	కట్టాబత్తిన ఆదిశేషయ్య తండ్రి వెంకటరణయ్య 42-2B
32	42-3	ప్రైవేట్	మెట్ట	0.0121408	వడ్లమూడి మల్లికార్జున తండ్రి వెంకటసుబ్బయ్య 42-3A
33	48	ప్రభుత్వం	పోరంబోకు	0.1497369	వాగు 48/2
34	68-10	ప్రైవేట్	మాగాణి	0.0242817	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకటరత్నం 68-10
35	68-15	ప్రైవేట్	మాగాణి	0.0647511	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసులు 68-15
36	68-3	ప్రైవేట్	మాగాణి	0.0323756	కట్టాబత్తిన లోకేశ్ తండ్రి శ్రీనివాసులు68-3B
37	68-4	ప్రైవేట్	మాగాణి	0.1214083	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకటరత్నం 68-4
38	69-11	ప్రైవేట్	మాగాణి	0.0647511	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకటరత్నం 69-11A
39	69-12	ప్రైవేట్	మాగాణి	0.1133144	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసులు 69-12A
40	69-6	ప్రైవేట్	మాగాణి	0.1011736	అనబోయిన వెంకట రమణయ్య తండ్రి శేషయ్య 69-6B
41	69-7	ప్రైవేట్	మాగాణి	0.0768919	కట్టాబత్తిన సుబ్బరత్నమ్మ భర్త వెంకటేశ్వర్లు 69-7B
42	69-8A	ప్రైవేట్	మాగాణి	0.072845	కట్టాబత్తిన ఆదినారాయణ తండ్రి చిన్న వెంకటసుబ్బయ్య 69-8A
43	69-8B	ప్రైవేట్	మాగాణి	0.1214083	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకటరత్నం 69-8B
44	69-9	ప్రైవేట్	మాగాణి	0.0404694	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకటరత్నం 69-9A
45	70-1	ప్రభుత్వం	పోరంబోకు	0.0161878	కాలువ 70-1-16
46	70-12	ప్రైవేట్	మాగాణి	0.0930797	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి సుబ్బారాయుడు 70-12A
47	70-13	ప్రైవేట్	మాగాణి	0.1173614	కట్టాబత్తిన ఆదినారాయణ తండ్రి చిన్న వెంకటసుబ్బయ్య, కట్టాబత్తిన అంకమ్మ భర్త వెంకట సుబ్బయ్య 70-13B
48	70-14	ప్రైవేట్	మాగాణి	0.0687981	బుధవారపు లక్ష్మి నరయ్య తండ్రి సుబ్బయ్య 70-14A
49	70-15	ప్రైవేట్	మాగాణి	0.0161878	కావర్తపు మధుబాబు తండ్రి సుబ్బయ్య 70-15A
50	70-2	ప్రైవేట్	మాగాణి	0.0687981	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసులు 70-2B
51	70-3	ప్రైవేట్	మాగాణి	0.0809389	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసులు 70-3B
52	70-4	ప్రైవేట్	మాగాణి	0.0202347	గొర్రె రావమ్మ భర్త నారాయణ 70-4A
53	70-5	ప్రైవేట్	మాగాణి	0.0445164	గొర్రె రావమ్మ భర్త నారాయణ 70-5A
54	70-6	ప్రైవేట్	మాగాణి	0.0647511	గొర్రె త్యాగయ్య తండ్రి నారాయణ శెట్టి70-6A
55	70-8A	ప్రైవేట్	మాగాణి	0.0202347	బుధవారపు లక్ష్మి నారాయణ తండ్రి సుబ్బయ్య, గొర్రె రావమ్మ భర్త నారాయణ 70-8A
56	73-1	ప్రైవేట్	మాగాణి	0.0080939	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకట రత్నం 73-1A
57	73-2	ప్రైవేట్	మాగాణి	0.0849858	కట్టాబత్తిన శ్రీనివాసులు తండ్రి వెంకట రత్నం 73-2A
58	73-9	ప్రభుత్వం	పోరంబోకు	0.0121408	కాలువ 73-9
59	88-1	ప్రైవేట్	మాగాణి	0.2670983	దండ ఆదినారాయణ తండ్రి పెద్ద వెంకయ్య 88-1B
60	88-2	ప్రైవేట్	మాగాణి	0.1335492	కారెంపూడిలక్ష్మయ్య తండ్రి మస్తానయ్య 88-2B
61	88-3	ప్రైవేట్	మాగాణి	0.2144881	దండ తిరుపాలమ్మ భర్త దశరథరామయ్య 88-3B
62	88-4	ప్రైవేట్	మాగాణి	0.0080939	సంది చెరుకు కృష్ణయ్య తండ్రి రమణయ్య 88-4A
63	88-5	ప్రైవేట్	మాగాణి	0.0971267	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి చిన్న వెంకట సుబ్బయ్య 88-5B
64	93-1C	ప్రైవేట్	మాగాణి	0.0607042	మావిళ్ల కృష్ణమూర్తి తండ్రి మర్కొండేయులు 93-1C
65	93-1D	ప్రైవేట్	మాగాణి	0.0404694	మావిళ్ల కృష్ణమూర్తి తండ్రి మర్కొండేయులు 93-1D1
66	93-1E	ప్రైవేట్	మాగాణి	0.0040469	మావిళ్ల వెంకట కృష్ణయ్య తండ్రి వెంకటసుబ్బయ్య 93-1E3
67	93-1E	ప్రైవేట్	మాగాణి	0.0404694	మావిళ్ల కృష్ణమూర్తి తండ్రి మర్కొండేయులు 93-1E
68	93-1F	ప్రైవేట్	మాగాణి	0.0364225	మావిళ్ల మల్లికార్జున తండ్రి సుబ్బయ్య93-1F
69	93-1G	ప్రైవేట్	మాగాణి	0.0768919	మావిళ్ల కృష్ణమూర్తి తండ్రి మర్కొండేయులు 93-1G2
70	93-1J	ప్రైవేట్	మాగాణి	0.0647511	మావిళ్ల చిరంజీవి తండ్రి సుబ్బయ్య 93-1J2
71	93-2	ప్రైవేట్	మాగాణి	0.3035208	మావిళ్ల వెంకటరమణయ్య తండ్రి కృష్ణయ్య 93-2B
72	94-10	ప్రైవేట్	మాగాణి	0.0323756	దండ కామేశ్వరమ్మ భర్త రమణయ్య 94-10B
73	94-11	ప్రైవేట్	మాగాణి	0.1416431	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి చిన్న వెంకట సుబ్బయ్య, దండ కామేశ్వరమ్మ భర్త రామయ్య, చుట్టు శ్రీనివాసులు తండ్రి సుబ్బయ్య94-11B
74	94-12	ప్రైవేట్	మాగాణి	0.0202347	చుట్టు శ్రీనివాసులు తండ్రి సుబ్బయ్య 94-12A
75	94-13	ప్రభుత్వం	పోరంబోకు	0.0242817	కాలువ 94-13-17
76	94-6	ప్రైవేట్	మాగాణి	0.0809389	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి చిన్న వెంకట సుబ్బయ్య 94-6B
77	94-7	ప్రైవేట్	మాగాణి	0.0890328	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి చిన్న వెంకట సుబ్బయ్య 94-7B
78	94-9	ప్రైవేట్	మాగాణి	0.0971267	కట్టాబత్తిన వెంకటేశ్వర్లు తండ్రి చిన్న వెంకట సుబ్బయ్య 94-9B
		మొత్తము		**96.1311366000002**	

సం/- కాంపిటెంట్ అథారిటీ,
భూ సేకరణ మరియు
రెవిన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు.

నేడు రైతుల దినోత్సవం




పిల్లలూ, ఈ రోజు రైతుల దినోత్సవం. మరి ఈ రోజు విశేషాలు తెలుసుకుందామా!

డిసెంబర్ 23, భారతదేశ 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు. ఈ రోజు వ్యవసాయరంగంపై చర్చలు, సదస్సులు, క్విజ్ పోటీలు, శిక్షణా శిబిరాలు, ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.

రైతు కుటుంబానికి చెందిన చరణ్ సింగ్ 1902లో ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలోని నూర్‌పూర్ గ్రామంలో జన్మించారు. సైన్సులో పట్టా పుచ్చుకొని, ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. న్యాయవిద్యను అభ్యసించి వకీలుగా ఘజియాబాదులో జీవితాన్ని ప్రారంభించారు. 1929లో మీరట్‌కి చేరి ఆ తదనంతరం కాంగ్రెసు పార్టీలో చేరారు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్యం కోసం అతను అహింసా పోరాటంతో మహాత్మా గాంధీని అనుసరించారు. అనేకసార్లు జైలుశిక్ష అనుభవించాడు. ఉప్పు చట్టాల వివాదాల కారణంగా బ్రిటీష్ వారు 6 నెలల జైలుకు పంపించారు. తన 34వ ఏట ఉత్తర ప్రదేశ్ శాసనసభకు ఛత్రౌలి నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. రైతుల కష్టం తెలుసుకున్న ఆయన అసెంబ్లీలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ బిల్లును ప్రవేశపెట్టారు. వ్యాపారులు, రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ఈ బిల్లు ఉద్దేశం. తర్వాత చాలా రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించాయి. దేశానికి రైతు వెన్నెముక లాంటివాడని భావించి రైతు యాజమాన్య వ్యవస్థను సంరక్షించి స్థిరీకరించేందుకు పోరాడారు.

చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దు అయ్యింది. కౌలుదారీ చట్టం అమల్లోకి వచ్చింది. రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం ప్రవేశపెట్టారు. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వం చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది.

రంగవల్లి






పి.కస్తూరి,
సంగీత కళాశాల రోడ్డు,
దుర్గాపురం, విజయవాడ.
11 చుక్కలు 11 వరుసలు (సరిచుక్క)

మా చిరునామా
రంగవల్లి, ప్రజాశక్తి దినపత్రిక, ప్రజాశక్తి భవనం అరవింద హై స్కూలు దగ్గర, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా. మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

'ఆస్కార్' షార్ట్ లిస్ట్‌లో మన చిత్రాలు



'ఆస్కార్'లో సత్తా చాటేందుకు నాలుగు భారతీయ చిత్రాలు తొలి అడుగు వేశాయి. ఉత్తమ అంతర్జాతీయ సినిమా కేటగిరీలో 'లాస్ట్ ఫిల్మ్ షో', ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'ఆర్ఆర్ఆర్' నుంచి 'నాటునాటు', ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ విభాగంలో 'ఆల్ దట్ బ్రీత్స్', ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో 'ది ఎలిఫెంట్ విష్పరర్' ఈ జాబితాలో చోటు సొంతం చేసుకున్నాయి. ఆస్కార్ అవార్డుల నామినేషన్స్‌లో పోటీ పడనున్న చిత్రాల షార్ట్‌లిస్ట్‌ను తాజాగా అకాడమీ ప్రకటించింది. సుమారు 10 విభాగాలకు సంబంధించిన ఈ నాలుగు విభాగాల్లో భారతీయ చిత్రాలు స్థానాలను దక్కించుకున్నాయి. షార్ట్‌లిస్ట్‌లో ఎంపికైన చిత్రాలకు జనవరి 12 నుంచి 17 వరకూ ఓటింగ్ నిర్వహించనున్నారు. ఆ ఓటింగ్‌ను ఆధారంగా చేసుకుని జనవరి 24న ఆస్కార్ నామినేషన్‌లో నిలిచిన చిత్రాలను ప్రకటిస్తారు. అనంతరం మార్చి 12న విజేతలకు ఆస్కార్ అవార్డులు అందించనున్నారు. 'నాటు నాటు' పాట ఎంపిక వివరాలు ఇలా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 81 పాటలు పోటీపడగా.. అందులో టాప్ 15 పాటలను అవార్డుల కమిటీ విడుదల చేసింది. అందులో 'నాటు నాటు' పాట చోటు దక్కింది. ఈ 15 పాటల నుంచి కేవలం 5 పాటలు మాత్రం ఆస్కార్స్ అఫిషియల్ నామినేషన్స్‌కి అర్హత సాధిస్తాయి.

దేశంలో 6,189 జడ్జిల పోస్టులు ఖాళీలు

- కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలో సుప్రీంకోర్టు నుంచి కింద కోర్టు వరకు 6,189 జడ్జి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. 2022 జనవరి 19 నాటికి దేశవ్యాప్తంగా జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 5,850 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లో 73 పోస్టులు, తెలంగాణలో 150 ఖాళీగా ఉన్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా 25 హైకోర్టుల్లో 333 పోస్టులు, సుప్రీం కోర్టులో 6 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఏపి హైకోర్టులో 7, తెలంగాణలో 9 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. దేశంలో 2022 డిసెంబర్ 15 నాటికి కిందస్థాయి కోర్టుల్లో 4,29,40,290 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మరో ప్రశ్న కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. అందులో సివిల్ కేసులు 1,09,34,257 కాగా, క్రిమినల్ కేసులు 3,20,06,033 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 8,16,562 కేసులు పెండింగ్‌లో ఉండగా, అందులో సివిల్ కేసులు 4,11,886 కాగా, క్రిమినల్ కేసులు 4,04,676 పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఏపిలో ఏడాదిలోనే 1,367 సివిల్ కేసులు, 41,044 క్రిమినల్ కేసులు పెరిగాయన్నారు. తెలంగాణలో 10,52,051 కేసులు పెండింగ్‌లో ఉండగా, అందులో సివిల్ కేసులు 4,19,433 కాగా, క్రిమినల్ కేసులు 6,32,618 పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఏడాదిలో 5,221 సివిల్ కేసులు, 27,077 క్రిమినల్ కేసులు పెరిగాయని తెలిపారు.

ఎన్ఆర్ఐ మహిళల నుంచి 2,372 ఫిర్యాదులు

ఐదేళ్లలో భర్తలు (జీవిత భాగస్వాములు) తమను వదిలివేశారని ఆరోపిస్తూ ఎన్ఆర్ఐ మహిళల నుంచి 2,372 ఫిర్యాదులు అందాయని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఫిర్యాదులు అందినప్పటి నుంచి వాటిని పరిశీలిస్తున్నామని తెలిపారు.

దేశంలో 2,336 ఐఎఎస్, ఐపిఎస్ పోస్టులు ఖాళీ

దేశంలో 2,336 ఐఎఎస్, ఐపిఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో 2022 జనవరి 1 నాటికి 1,472 ఐఎఎస్, 864 ఐపిఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అందులో ఏపిలో 42 ఐఎఎస్, 16 ఐపిఎస్ పోస్టులు, తెలంగాణలో 44 ఐఎఎస్, 17 ఐపిఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

దేశంలో 564 క్రీడా కోటా పోస్టులు ఖాళీగా ఉన్నాయి

దేశంలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో క్రీడా కోటాలో 564 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ తెలిపారు. గ్రూప్ ఎ, గ్రూప్ బి పోస్టులు 1,524 క్రీడా కోటాకు మంజూరు కాగా, ప్రస్తుతం 960 పోస్టులు భర్తీ అయ్యాయని, ఇంకా 564 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

ఐదేళ్లలో రైలు ప్రమాదాల్లో 80 ఏనుగులు మృతి

ఐదేళ్లలో దేశంలోని పది రాష్ట్రాల్లో రైలు ప్రమాదాల్లో 80 ఏనుగులు మృతి చెందినట్లు కేంద్ర అటవీ, పర్యావరణ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే తెలిపారు.

దేశంలో 12.64 శాతం రోడ్డు ప్రమాదాలు పెరిగాయి

దేశంలో గతేడాది 12.64 శాతం రోడ్డు ప్రమాదాలు పెరిగాయని కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2021లో దేశంలో 4,12,432 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, అంతకు ముందు ఏడాది (3,66,138 ప్రమాదాలు)తో పోల్చితే 12.64 శాతం ప్రమాదాలు పెరిగాయని తెలిపారు.



అమెరికాలో జెలెన్‌స్కీ

వాషింగ్టన్ : రష్యాతో జరిగే యుద్ధంలో తమకు సాయం చేస్తున్నందుకు అమెరికన్ నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేసేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ బుధవారం అమెరికాలో పర్యటించారు. యుద్ధాన్ని ముగించడానికి చేసే ప్రయత్నాల్లో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌కు సాయంగా ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు బైడెన్, అమెరికన్ కాంగ్రెస్‌లు కోట్లాది డాలర్లను అందచేశాయి. ఓవల్ కార్యాలయంలో జెలెన్‌స్కీకి బైడెన్ స్వాగతం పలికారు. గతంలోనే తాను అమెరికా రావాలను కున్నానని, అయితే అమెరికా అందచేసిన సాయం, మద్దతు వల్ల ఇప్పుడు పరిస్థితి అదుపులో వుందని, అందుకే తాను రాగలిగానని జెలెన్‌స్కీ చెప్పారు. శాంతి కోసం యుద్ధాన్ని ముగించడమనేది లేదని, ఒక దేశాధ్యక్షుడిగా ఉక్రెయిన్ సార్వభౌమాధికారం, స్వేచ్ఛ, ప్రాదేశిక సమగ్రతలు పునరుద్ధరించ బడితేనే యుద్ధం ముగుస్తుందని వ్యాఖ్యానించారు. అలాగే రష్యా సైనిక చర్య వల్ల జరిగిన నష్టాన్ని కూడా తిరిగి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యుద్ధ వ్యయాలు పెరిగిపోవడం పట్ల, ఆహార, ఇంధన సరఫరాలు దెబ్బతినడం పట్ల అమెరికా మిత్రపక్షాలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి మద్దతును, సాయాన్ని పునరుద్ధరించుకోవడం కోసం ఈ పర్యటన ఉద్దేశించబడింది.

నాలుగు లక్షల కోట్ల పైనే!

- శాఖల బడ్జెట్ ప్రతిపాదనలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వార్షిక బడ్జెట్ కసరత్తు మూస ధోరణిలోనే సాగుతోంది. వివిధ ప్రభుత్వ శాఖలు రానున్న ఆర్థిక సంవత్సరానికి నాలుగు లక్షల కోట్ల రూపాయల పైనే ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించినట్లు సమాచారం. గత ఏడాది బడ్జెట్ కేటాయింపులు, చేసిన వ్యయం ఆధారంగానే కొత్త ప్రతిపాదనలు సమర్పించాలని, వీలయినంత వరకు రెవెన్యూ వ్యయాన్ని తగ్గించుకోవాలని ఆర్థికశాఖ నిర్దేశించినప్పటికీ ఇంత భారీ మొత్తంలో ప్రతిపాదనలు అందడం చర్చనీయాంశమైంది. ఈ నెల 16వ తేదీ వరకు అన్ని శాఖల కార్యదర్శులతో ఆర్థికశాఖ నిర్వహించిన భేటీలలో ఈ ప్రతిపాదనలు అందాయి, గత ఏడాది 3.50 నుంచి నాలుగు లక్షల కోట్లవరకు ప్రతిపాదనలు అందగా రూ2.28 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రతిపాదించారు.

కేటాయింపులు, ఖర్చు మధ్య అంతరం

గత ఏడాది బడ్జెట్‌లో కేటాయింపులకు, నిధుల విడుదలకు మధ్య భారీ అంతరాలు నెలకొన్నాయి. అనేక శాఖలకు కేటాయించిన నిధుల్లో సగం కూడా రాని పరిస్థితి ఉంది. అలా వచ్చిన సగం నిధులను కూడా కొన్ని శాఖలు ఖర్చు చేయకపోవడం, ఆయా శాఖలకు ఇచ్చిన నిధులను ఆర్థికశాఖ పిడి ఖాతాల ద్వారా వాపసు తీసుకోవడం జరిగినట్లు శాఖల అధికారులే చెబుతున్నారు. మరోవైపు అనేక శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోపాటు, ఇతర చిరుద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.

జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- రాజాం సభలో చంద్రబాబు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమవుతోందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్ట్‌నూ పూర్తి చేయలేకపోయారన్నారు. తాను సంపదను సృష్టించి పేదవారికి ఖర్చు పెడతానని తెలిపారు. విజయనగరం జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఆయన రాజాంలో రోడ్డు షో నిర్వహించారు. నాతవలస నుంచి రణస్థలం, పొందూరు, పొగిరి మీదుగా రాజాం చేరుకున్నారు. పొగిరి నుంచి రాజాం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజాంలోని ఆర్‌సిఎం చర్చల సెమీ క్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. అంబేద్కర్ కూడలిలో జరిగిన సభలో మాట్లాడారు. జగన్ భస్మాసురుడు లాంటివాడని, ఆయనకు అధికారం కట్టబెట్టడంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ లేదని, కేసులు, అరెస్టులో ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఇలాంటి దుర్మార్గుడైన ముఖ్యమంత్రిని చూడలేదని పేర్కొన్నారు. విశాఖపట్నం రాజధాని ప్రతిపాదన లేదని సుప్రీంకోర్టులో చెప్పారని, విశాఖపై జగన్‌కు ప్రేమలేదని, అక్కడి ఆస్తులపైనే ప్రేమంతా అని విమర్శించారు. రాజధాని పేరుతో గంజాయి కేంద్రంగా మార్చారని, ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని ఆరోపించారు. రుషికొండ, బోడికొండలను ఆక్రమిస్తున్నారని, జగన్ విలాసాలకు రుషికొండ తరిగిపోతోందని విమర్శించారు. రూ.40 వేల కోట్ల ఆస్తులు విశాఖలో కొట్టేశారని ఆరోపించారు. కలెక్టర్ ఆఫీసు, ఎంఆర్ఓ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో మొన్నటి వరకూ విజయసాయి పెత్తనం చేశారని, ఇప్పుడు సుబ్బారెడ్డి పెత్తనం సాగిస్తున్నారని అన్నారు. మద్యం ధర పెంచి నిషేధం కోసమంటూ జనాలను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. మద్యం అమ్మగా వచ్చిన డబ్బు, ఇసుక అక్రమ సొమ్ము తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌కు తరలిపోతోందని ఆరోపించారు. తినేసిన డబ్బులన్నీ కక్కించే వరకూ నిద్రపోనని అన్నారు. అమ్మఒడి సహా సంక్షేమ పథకాలన్నీ చాలామందికి అందడం లేదన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలంటే కష్టమని, నాశనం చేయడానికి ఎక్కువ సమయం అవసరం లేదని పేర్కొన్నారు. విభజన రాష్ట్రం అభివృద్ధికి విజన్ 2029గా చేయాలని సంకల్పించానని, ఒక్క ఛాన్సుకు మోసపోవద్దని అన్నారు. ఒక్క ఛాన్స్ అని విద్యుత్తు తీగను పట్టుకుంటామా? అని ప్రశ్నించారు. రాజాంలో 20 చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేస్తే వాటిని కనుమరుగు చేశారని విమర్శించారు. పోలీసుల్లో మంచివారు ఉన్నారని, కానీ జగన్ చెప్పినట్లు వినాలని చట్టాన్ని చేతిలోకి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. బిసిలను బానిసలుగా జగన్ చూస్తున్నారని విమర్శించారు. బుద్ధి, జ్ఞానం ఉంటే మంత్రులు బొత్స, ధర్మాన ఇప్పటికైనా మారాలన్నారు. రెండు రాష్ట్రాలను కలిపేస్తామని సజ్జల అంటున్నారని, ఇది సాధ్యమేనా నిలదీశారు. మన దగ్గరే పెరిగిన స్పీకర్ నోటికొచ్చినట్లు మాట్లాడితే చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. రాష్ట్రంలో సైతాన్ భూతం ఉందని, ఆ భూతాన్ని తరిమేయాలని కోరారు. టిడిపి నాయకులు కె.అచ్చెన్నాయుడు, పి.అశోక్‌గజపతిరాజు, కళా వెంకటరావు, మాజీ మంత్రి కోండ్రు మురళీ, నాయకులు కావలి గ్రీష్మ తదతరులు పాల్గొన్నారు.



నాతవలసలో చంద్రబాబుకు గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు

తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌జిటి భారీ జరిమానా

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) భారీ జరిమానా విధించింది. కృష్ణా నదిపై నిర్మిస్తోన్న పాలమూరు-రంగారెడ్డి, దిండి ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలు అమలు చేయనందుకు రూ.920 కోట్ల జరిమానా విధిస్తూ ఎన్‌జిటి చెన్నై బెంచ్ గురువారం తీర్పు వెలువరించింది. ఈ ప్రాజెక్టుకు పర్యావరణం సహా అనేక ఇతర అనుమతులు లేవని, నిర్మాణాలను నిలుపుదల చేయాలని గతంలోనే తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్‌జిటి ఆదేశించింది. అనుమతులు లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారంటూ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కోస్గి వెంకటయ్య అనే వ్యక్తి ఎన్‌జిటిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై కర్నూలుకు చెందిన చంద్రమౌళేశ్వరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పిటిషన్లు దాఖలు చేశాయి. విచారణ చేపట్టిన ఎన్‌జిటి... తెలంగాణ ప్రభుత్వానికి జరిమానా విధించింది. పర్యావరణ అనుమతులు లేకుండా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మించినందుకు రూ.300 కోట్లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. పర్యావరణ నష్టపరిహారం కింద రూ.528 కోట్లు, దిండి ప్రాజెక్టుకు సంబంధించి రూ.92 కోట్ల జరిమానా విధించింది. జరిమానా మొత్తాలను మూడు నెలల్లో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్ఎంబి) వద్ద జమచేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఓటు నిర్బంధం చేయాలి

- జంతర్ మంతర్‌లో ఆందోళన
- టిడిపి, వైసిపి ఎంపిలు, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా సంఘీభావం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతి ఒక్కరూ నిర్బంధంగా ఓటు వేసేలా వ్యవస్థలో మార్పు తీసుకురావాలని వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఓటు హక్కు వినియోగించుకున్నవారికే ప్రభుత్వాలు సంక్షేమ ఫలాలు అందించాలన్నారు. గురువారం జంతర్ మంతర్‌లో చిత్తూరు జిల్లాకు చెందిన మూమెంట్ ఫర్ కంపల్సరీ ఓటింగ్ కన్వీనర్ పోతుగుంట విజయబాబు ఆధ్వర్యంలో 'ఓటు హక్కు నిర్బంధం చేయాలి-ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం చేయాలి' అనే డిమాండ్‌తో ఆందోళన జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, టిడిపి, వైసిపి ఎంపిలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నేతలు మాట్లాడుతూ 75 ఏళ్ల అనుభవంలో ప్రజాస్వామ్యంలో లోపాలను సరిదిద్దాల్సిన ఆవశ్యకత పాలకులపై ఉందన్నారు ప్రజలు కూడా తమ ఓటు హక్కు విలువ తెలుసుకోవాలని సూచించారు. రేషన్‌కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని డిమాండు చేస్తున్నారు కానీ ఓటు హక్కును వందశాతం మంది ఎందుకు వినియోగించుకోవడం లేదని ప్రశ్నించారు. ఉన్నత విద్యా వంతులైన వారు కూడా ఎన్నికల రోజును ఓ సెలవు దినంగా చూడడం సరికాదన్నారు. ఓటును ఐచ్ఛికం చేయడం వల్లే ఇదంతా చేయగలుతున్నారని పేర్కొన్నారు. విజయబాబు చేస్తున్న ఈ ఉద్యమం దేశమంతా పాకాలని, ఎన్నికల్లో సంస్కరణలు రావాలని అభిలషించారు. టిడిపిలు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్రకుమార్, వైసిపి ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎంపి రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు.

వేమన మాట..సమాజ చైతన్య బాట

- ఆలోచింపజేసిన నాటకం
- 'అనంత'లో ముగిసిన బహుజన సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నాలుగు వందల ఏళ్ల నాడు సమాజంలో నెలకొన్న అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా పద్యాల రూపంలో ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాన్ని వేమన చేపట్టారని రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ హరిత రాజగోపాల్ అన్నారు. ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా జరుగుతున్న బహుజన సాంస్కృతిక ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరిత రాజగోపాల్ హాజరయ్యారు. హరిత రాజగోపాల్ మాట్లాడుతూ..సమాజంలోని అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా అనేక మంది మహనీయులు కృషి చేశారని పేర్కొన్నారు. అటువంటి మహనీయల జీవిత ఇతివృత్తాల ఆధారంగా నాటక రూపకాన్ని ప్రదర్శించి, నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. కులాలు, మతాలు వద్దు.. ఐక్యమత్యమే ప్రధానమని చాటిచెప్పారన్నారు. తదనంతరం వేమన నృత్య నాటక రూపకాన్ని అభ్యుదయ అకాడమీ కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసాదరెడ్డి, డాక్టర్ శంకరయ్య, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్యచంద్ర, సిఐటియు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



వినురవేమ నాటకంలోని ఓ దృశ్యం

రష్యాకి చెందిన వేగ్నర్ మిలటరీ గ్రూప్‌పై బైడెన్ ప్రభుత్వ ఆంక్షలు

వాషింగ్టన్ : రష్యాకి చెందిన వేగ్నర్ మిలటరీ గ్రూప్‌కు సాంకేతిక ఎగుమతులపై బైడెన్ ప్రభుత్వం కొత్త ఆంక్షలు విధించింది. ఉక్రెయిన్‌పై రష్యా జరిపే యుద్ధంలో పోషించిన పాత్రకు గానూ ఆ గ్రూపు సరఫరాలను మరింత దెబ్బతీసే ప్రయత్నంలో అమెరికా ఈ చర్య తీసుకుంది. ఉక్రెయిన్‌లోని క్రిమియా ప్రాంతాన్ని రష్యా 2017లో తమలో కలిపేసుకున్న తర్వాత వేగ్నర్ గ్రూపును వాణిజ్య బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. ఇప్పుడు ఆ సంస్థను మిలటరీ ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థగా ముద్ర వేశారు. ప్రపంచంలో ఎక్కడైనా సరే అమెరికన్ సాంకేతికతతో తయారైన పరికరాలు ఆ సంస్థకు అందుబాటులోకి రావడంపై కొత్తగా ఆంక్షలు విధించారు. ఉక్రెయిన్‌వ్యాప్తంగా అత్యాచారాలకు, మానవ హక్కుల దుర్వినియోగానికి వేగ్నర్ గ్రూపు పాల్పడుతోందని అమెరికా వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి అలాన్ ఎస్టీవ్స్ విమర్శించారు. బుధవారం వైట్‌హౌస్‌లో బైడెన్‌తో జెలెన్‌స్కీ భేటీ అయిన నేపథ్యంలో ఉక్రెయిన్‌కు మద్దతుగా ఈ చర్య తీసుకున్నారు. కాగా, ప్రైవేట్ మిలటరీ కాంట్రాక్టర్ అయిన వేగ్నర్ గ్రూపునకు క్రెమ్లిన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి.

నేపాల్ ప్రధానిగా షేర్ బహదూర్ దేబా

ఖాట్మాండ్ : నేపాల్ ప్రధాన మంత్రిగా షేర్ బహదూర్ దేబా మరోసారి బాధ్యతలు స్వీకరించనున్నారు. నేపాల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా దేబా ఎన్నికైయ్యారు. దేవుబా, తన ప్రత్యర్థి, పార్టీ ప్రధాన కార్యదర్శి గగన్ కుమార్ థాపాపై 39 ఓట్ల తేడాతో విజయం సాధించారు. దేబాకి 64 ఓట్లు లభించగా, థాపాకి కేవలం 25 ఓట్లు మాత్రమే వచ్చాయి. పార్టీకి చెందిన మొత్తం 89 మంది ఎంపిలు ఈ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఎంపిలకు దేబా కృతజ్ఞతలు తెలిపారు.. రాబోయే రోజుల్లో పార్టీని ఎటువంటి అడ్డంకులు లేకుండా ముందుండి నడిపిస్తానని చెప్పారు. నేపాల్‌లో నవంబర్ 20న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నేపాలీ కాంగ్రెస్ అత్యధిక మెజారిటీ సాధించిన ఏకైక పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే.

అమెరికా, భారత్ మిలటరీ చీఫ్‌ల భేటీ

వాషింగ్టన్ : అమెరికా-భారత్ సైనిక సంబంధాలను మరింత విస్తరించుకోవాలని ఇరు పక్షాల రక్షణ శాఖ చీఫ్‌లు నిర్ణయించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా వాతావరణంపై అంచనాలను, అభిప్రాయాలను ఇరుపక్షాలు పంచుకున్నాయి. ద్వైపాక్షిక సహకారం పెరగడానికి గల మార్గాలపై చర్చించారు. భారత్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మార్క్ ఎ.మైలే, భారత డిఫెన్స్ చీఫ్ జనరల్ అనీల్ చౌహాన్‌లు సమావేశమయ్యారు. అమెరికా, భారత్ ప్రధాన రక్షణ భాగస్వామ్యం కింద పటిష్టమైన సైనిక సంబంధాలపై ఇరు పక్షాలు చర్చించాయని అమెరికా జాయింట్ స్టాఫ్ డిప్యూటీ ప్రతినిధి జోసెఫ్ హోల్‌స్టెడ్ తెలిపారు. స్వేచ్ఛా, పారదర్శక ఇండో-పసిఫిక్‌ను కొనసాగించాలంటే భారత్ చాలా కీలకమైన ప్రాంతీయ నేత అని, ముఖ్యమైన భాగస్వామి అని ఆయన వ్యాఖ్యానించారు.

తొలిరోజు టీమిండియాదే!

బౌలింగ్‌లో మెరిసిన ఉమేశ్, అశ్విన్.. బంగ్లాదేశ్-227ఆలౌట్



ఢాకా: రెండో, చివరి టెస్ట్‌లో టీమిండియా బౌలర్లు సమిష్టిగా రాణించారు. ఉమేశ్ యాదవ్(4/25), అశ్విన్(4/71), ఉనాద్కట్(2/50) బౌలింగ్‌లో రాణించడంతో బంగ్లాదేశ్ జట్టు 227పరుగులకే కుప్పకూలింది. బంగ్లా మిడిలార్డర్ బ్యాటర్ మొమినుల్ హక్(84), ముస్తాఫిజుర్ రహీమ్(26), లింటన్ దాస్(25) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (20 బంతుల్లో 14 నాటౌట్; ఫోర్, సిక్స్), కేఎల్ రాహుల్ (30బంతుల్లో 3నాటౌట్) క్రీజ్‌లో ఉన్నారు. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌కు శుభారంభం దక్కలేదు. షాంటో, జాకీర్ కలిసి తొలి వికెట్‌కు 39పరుగులు జతచేశారు. ఆ తర్వాత మోమినుల్ రాణించినా.. కెప్టెన్ షకీబ్(16) నిరాశపరిచాడు. చివర్లో అశ్విన్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడంతో బంగ్లా 227 పరుగులకు కుప్పకూలింది. పదో స్థానంలో వచ్చిన ఖలిద్ అహ్మద్‌ను అశ్విన్ అవుట్ చేయడంతో బంగ్లా ఇన్నింగ్స్ ముగిసింది. కాగా, ఈ మ్యాచ్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఓ అనూహ్యమైన మార్పు చేసింది. తొలి టెస్ట్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు విన్నర్ కుల్దీప్ యాదవ్‌ను పక్కకు పెట్టి సంచలన నిర్ణయం తీసుకుంది. అతని స్థానంలో 31 ఏళ్ల సౌరాష్ట్ర పేసర్ జయదేవ్ ఉనద్కత్‌కు అవకాశం కల్పించింది. 12 ఏళ్ల తర్వాత జట్టులో చోటు దక్కించుకున్న ఉనద్కత్.. మేనేజ్‌మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా 2 వికెట్లతో రాణించాడు.

మెరిసిన రికీ బుయ్

చెన్నై: తమిళనాడుతో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 114పరుగుల ఆధిక్యతలో నిలిచింది. రికీ బుయ్(62) అర్థసెంచరీతో మెరిసాడు. దీంతో ఆంధ్ర జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 5వికెట్లు నష్టపోయి 162పరుగులు చేసింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 273పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన తమిళనాడు జట్టు 345పరుగులకు ఆలౌటైంది. ఆంధ్ర బౌలర్లు నితీశ్ కుమార్(4/37), లలిత్ మోహన్(3/131), శశికాంత్(2/74) రాణించారు.

తమిళనాడుతో రంజీ మ్యాచ్ ఇన్నింగ్స్ తేడాతో ఓడిన హైదరాబాద్

ఇన్నింగ్స్ తేడాతో ఓడిన హైదరాబాద్

రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్ 217 పరుగుల తేడాతో ముంబయి చేతిలో ఓటమిపాలైంది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి జట్టు 6వికెట్ల నష్టానికి 651పరుగుల భారీస్కోర్ చేస్తే.. హైదరాబాద్ జట్టు 214పరుగులకే ఆలౌటైంది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్‌లోనూ ముంబయి బౌలర్ల ధాటికి 220పరుగులకే కుప్పకూలింది. శ్యామ్ ములానీ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 11వికెట్లు తీసాడు.

స్టార్ ఆటగాళ్లు ఏ ఫ్రాంచైజీ చెంతకో..!

కావల్సింది 87, రేసులో 405మంది క్రికెటర్లు నేడు కొచ్చి వేదికగా ఐపిఎల్ మినీ వేలం

ముంబయి: ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్-16కు సంబంధించిన మినీ వేలం కొచ్చి వేదికగా శుక్రవారం జరగనుంది. 10 ఫ్రాంచైజీలు 87మంది ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేసుకోవాల్సి ఉంది. మినీ వేలం రేసులో 405మంది ఉన్నారు. వీరిలో 273మంది భారత, మరో 132మంది విదేశీ ఆటగాళ్లున్నారు. మరో నలుగురు అసోసియేట్ దేశాలకు చెందినవారు. వీరిలో రూ.2కోట్ల బేస్ ధరతో 19మంది, రూ.1.50కోట్ల బేస్ ధరతో 11మంది ప్లేయర్స్ ఉన్నారు. విదేశీ ఆటగాళ్లలో బెన్ స్టోక్స్‌తో పాటు సామ్ కుర్రాన్, రిలే రూసో, నికోలస్ పురాన్, హ్యారి బ్రూక్, కామెరూన్ గ్రీన్, సికిందర్ రాజా వంటి స్టార్లు వేలంలో ఉన్నారు. అలాగే మయాంక్ అగర్వాల్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవడంతో మినీ వేలంలో అత్యధిక ధర పలికే ఆటగాడెవరో మరి కొద్ది గంటల్లో తేలిపోనుంది.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68